సంపుటి: 1 | సంచిక: 159 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in శనివారం, 07 జనవరి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

కిషన్ రెడ్డివి అన్నీ అబద్ధాలే..

నిలదీస్తే ఒక సమాధానం చెప్పడు

కేంద్ర నిధులు మళ్లించారని రుజువు చేస్తే రాజీనామా.. లేదంటే ఆయన రాజీనామా చేయాలి

తెలంగాణ నిధులను బీజేపీ రాష్ట్రాల్లో పంచుతున్నారు

రెండు కోట్ల ఉద్యోగాలన్న బీజేపీ.. ఉన్న ఉద్యోగాలను ఊడగొడుతుంది

మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రమాదకరమైన పార్టీ బీజేపీ

పాఠాజుర్‌నగర్ బహిరంగ సభలో మంత్రి కేటీఆర్

నూర్యాపేట జనవరి 6 (యదార్థవాది) కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపీలకు సిగ్గుశరం, లజ్జలేదని మంత్రికెటిఆర్ మండిపడ్డారు. నిధులు దారిమళ్లించారని కిషన్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిధులు తెలంగాణవి తీసుకుని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఖర్చుచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నోరు తెరిస్తే వచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి టార్గెట్ గా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణ కట్టిన డబ్బులు తీసుకెళ్లి, ఇతర రాష్ట్రాల అభివృద్ధికి వాడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పింది తప్పని రుజువు చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని అని అన్నారు. లేకపోతే కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కేటీఆర్ సవాల్ విసిరారు. కిషన్ రెడ్డి లాంటి నన్నాసి నోరికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. ఆయన మాట్లాడేవన్ని అబద్దాలు,నిలదీస్తే ఒక్క సమాధానం చెప్పడని మండిపడ్డారు. హాజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ ప్రశ్నాని ప్రసంగించారు. బీజేపీ వల్ల కార్పొరేట్ శక్తులు బాగుపడ్డాయి. ప్రజలు మాత్రం మరింత అగాధంలోకి వెళ్లారు. మోదీ వల్ల దేశం అప్పుల పాలైంది.. దేశం అభాసుపాలైందన్నారు. దేశానికి వేగ చుక్క మన తెలంగాణ అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాల మాట పక్కన పెడితే ఉన్న వాటిని ఊడగొడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. మంచి ఎవరు చేస్తున్నారన్నది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికే పార్టీ పేరు మార్చామే తప్ప అభివృద్ధి, సంక్షేమం విషయంలో తేడా ఉండదని కేటీఆర్ స్పష్టం చేశారు. 'భారతీయ జనతా పార్టీ ప్రమాదకరమైన పార్టీ, మతాల మధ్య పంచాయితీ పెట్టడం బీజేపీ పని. దాని ఉచ్చులో యువత పడొద్దని అని కేటీఆర్ అన్నారు. పాఠాజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన భారత్ రాష్ట్ర సమితి బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి దిక్సూచిలా తెలంగాణ రాష్ట్ర పథకాలు అమలవుతున్నాయని

మిగతా 2లో..

జగన్ మాట వింటే పోలీసులకు జైలు తప్పదు

- పట్టాదారు పాసు పుస్తకంపై సీఎం ఫొటోనా..
- విశాఖను డ్రగ్స్‌కు అడ్డగా మార్చుతున్నారు
- కుప్పం పర్యటనలో జగన్, పోలీసులపై చంద్రబాబు మండిపాటు

కుప్పం జనవరి 6 (యదార్థవాది) సొంత నియోజక వర్గం కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన ముగిసింది. చంద్రబాబు పర్యటన మూడోజాల పాటు సాగింది. ఈ నెల 4న ఆయన కుప్పం నియోజకవర్గానికి వచ్చారు. ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొనగా, కొన్ని చోట్ల ఉద్రిక్తతలు ఎదురయ్యాయి. టీడీపీ శ్రేణులపై లాఠీచార్జి కూడా జరిగింది. తన ప్రచార రథాన్ని పోలీసులు ఎత్తుకెళ్లారంటూ పోలీసులపై చంద్రబాబు మండిపడ్డారు. సంగనపల్లిలో ఓ దశలో ఒక్కడి నుంచి మాట్లాడలంటూ తన వాహన శ్రేణికి ఎక్కి ప్రసంగించారు. ఉన్నది సీఎం చెప్పాడు తనను పోలీసులు కుప్పంలో అడ్డుకున్నారని మండిపడ్డారు. "నాకు వాహనం ఇవ్వకపోతే బస్సు పైకెక్కి మాట్లాడాల్సి

మిగతా 2లో..

సత్యనాదెల్లతో.. బిజినెస్ బిర్యాని కోసం మాట్లాడాను

ట్విట్టర్ వేదికగా వెల్లడించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జనవరి6 (యదార్థవాది) మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లను.. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కలిశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన ట్విట్టర్‌లో ఓ పోస్టు చేశారు. ఇద్దరు హైదరాబాదీలు కలవడం శుభదినం అని తుందని మంత్రి కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. సత్య నాదెళ్లతో బిజినెస్, బిర్యానీ గురించి చర్చించినట్లు మంత్రి కేటీఆర్

మిగతా 2లో..

కేసీఆర్ ప్రభుత్వంపై త్వరలో.. అమిత్‌షా చార్జ్‌షీట్

- ప్రజా సమస్యలపై మేధావుల సమ్మేళనం
- బడా బాబులు కొమ్ముగాస్తున్న దళిత బంధు
- రైతుల ఆందోళన కెసిఆర్ పతనానికి నాంది
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్,జనవరి6 (యదార్థవాది) కామారెడ్డిలో రైతుల ఆందోళన కేసీఆర్ పతనానికి నాంది అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. వారి భూములను లాక్కునే కుట్రలను వారే తిప్పి కొట్టారని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రైతులను ముంచుతూ ఎగతాళి, వ్యంగ్యంగా మాట్లాడటాన్ని బీజేపీ నేత ఖండించారు. దొడ్డి దారిన కాకుండా.. గ్రామసభ నిర్వహించి ముసాయిదా ప్లాన్‌పై నిర్వయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ

మిగతా 2లో..

ఉత్తరాదిలో చలుకు... ఒక్కరోజులో 25 మంది మృతి

చలుని వాతావరణంలో గుండెపోటు మృత్యువులకు మాత్రమే పరిమితం కాదు

2లో..

వేములవాడలో వంద కోట్ల భూ కుంభకోణం

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అది శ్రీనివాస్

2లో..

అక్రమ ఇసుక రవాణాకు వేలం పాట

2లో..

కామారెడ్డి బంద్ ఉద్రిక్తం

- స్వచ్ఛందంగా వాణిజ్య సముదాయాల మూసివేత
- రైతుల ఆందోళనలను అడ్డుకున్న పోలీసులు

కామారెడ్డిజనవరి6 (యదార్థవాది) కామారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా బంద్ ఉధ్రిక్తంగా మారింది. రైతులు రోడ్డపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అయితే రైతులు చేపట్టిన ఆందోళన భాగంగా బంద్ పాటిస్తున్నారు. రైతు ఐక్యవేదిక ఇచ్చిన బంద్ కు పలు రాజకీయ పార్టీలు ఇప్పటికే మద్దతు తెలిపాయి. స్థానిక రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కామారెడ్డి టౌన్‌లో వ్యాపార సంస్థలను మూసివేయించారు. మరోవైపు వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలికారు. వ్యాపార సంస్థలను మూసేసారు. బందుకు మద్దతుగా విద్యాసంస్థలకు కూడా సెలవు ప్రకటించారు. దీంతో రైతులు రోడ్డపైకి వచ్చి నిరసనలు తెలిపారు. పోలీసులు అప్రమత్తం అయి వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు కామారెడ్డి నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డిని ఉదయమే పోలీసులు హౌస్

మిగతా 2లో..

పార్టీని వీడిన 12 ఎమ్మెల్యేలపై పోలీసులకు ఫిర్యాదు

- స్వప్రయోజనాల కోసమే అప్పటి టీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు
- పార్టీ ఫిరాయింపుపై సీబీఐ విచారణ జరపాలని విజ్ఞప్తి

మొయినాబాద్ జనవరి 6 (యదార్థవాది) గతంలో కాంగ్రెస్ ను వీడి నాటి టీఆర్ఎస్ (ఇప్పుడు బీఆర్ఎస్)లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ కాంగ్రెస్ అగ్రనేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మల్లు రవి, సంపత్ తదితరులు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లారు. ఆ 12 మంది ఎమ్మెల్యేలు స్వప్రయోజనాల కోసమే అధికార పార్టీలో చేరారని ఆరోపించారు. పార్టీ మారిన తర్వాత వారు రాజకీయ, ఆర్థిక ప్రయోజనలు పొందారంటూ ఆ మేరకు వివరాలను తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుపై సీబీఐ విచారణ జరపాలని కాంగ్రెస్ నేతలు కోరారు. సబితా రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డి, వీరం హర్షవర్ధన్ రెడ్డి, గంధ వెంకటరమణారెడ్డి, రేగ కాంతారావ్, చీరుమర్తి లింగయ్య, ఉపేందర్ రెడ్డి, జాజుల సురేందర్, ఆత్రం సక్కు, బానోతు హరిప్రియా నాయక్, సుధీర్ రెడ్డి, వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ తరఫున ఎన్నికల్లో గెలిచి అప్పట్లో టీఆర్ఎస్ లోకి వెళ్లారు.

సుప్రీంకు 44 మంది కొత్త జడ్జిలు

న్యాయమూర్తుల నియామకంలో జాప్యంపై దాఖలైన పిటిషన్‌పై విచారణ

న్యూఢిల్లీ జనవరి 6 (యదార్థవాది) సుప్రీం కోర్టు న్యాయమూర్తుల నియామకం కోసం మూడు రోజుల్లో 44 మంది జడ్జిల పేర్లను ప్రకటించనున్నట్లు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. న్యాయమూర్తుల నియామకంలో జాప్యంపై దాఖలైన పిటిషన్ విచారణ సంద ర్భంగా పెండింగ్‌లో ఉన్న పేర్లను వీలైనంత త్వరగా క్లియర్

మిగతా 2లో..

పవన్ ఇంటి ముందు... మహిళ హంగామా

దుస్తులు విప్పేస్తూ.. రాళ్లతో దాడి

హైదరాబాద్ జనవరి 6 (యదార్థవాది) టాలీవుడ్ పవన్ స్టార్ జనసేన పార్టీ టీఫ్ పవన్ కల్యాణ్ నివాసం వద్ద జాయిన్ కమల (36) అనే మహిళ హంగామా సృష్టించింది. పవన్ కల్యాణ్ ఫైద రాబాదు జూబ్లీహిల్స్ లో రోడ్ నెం.3,5లో నివాసం ఉంటున్నారు. ఆ మహిళ తాను పవన్ కల్యాణ్ ను కలవాలని

మిగతా 2లో..

పాపకి ఇరవై మందు...

మహిళ హంగామా

మొదటిపేజీ తరువాయి...

సెక్యూరిటీ సిబ్బంది చెప్పింది. అందుకు వారు అంగీకరించకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. తన దుస్తులు తీసేస్తూ, రాళ్లతో వారిపై దాడికి దిగింది. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, కేసు నమోదు చేసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు ఆమెను స్టేషన్ కు తరలించారు. జాయ్ కమల తమిళనాడుకు చెందిన మహిళ అని గుర్తించారు. మధురై ప్రాంతానికి జాయ్ కమలకు మతిస్థిమితంలేదు. ఆమె గతంలో పవన్ మేనల్లుడు, హీరో సాయితేజ్ ఇంటి వద్దకు ఇలాగే హంగామా సృష్టించినట్లు తెలిసింది. అప్పట్లో ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఎర్రగడ్డ మానసిక చికిత్స కేంద్రానికి తరలించారు.

సుప్రీంకు 44 మంది కొత్త జడ్జిలు

మొదటిపేజీ తరువాయి...

చేయాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టుల కొలీజియం సిఫారసు చేసి, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లోనున్న 104 మంది జడ్జిల పేర్లనుంచి 44 మందిని ఏరికోరి తన వారాంతంలో సుప్రీంకోర్టుకు పంపే ఆలోచన ఉందని అట్నీ జనరల్ ఆర్. వెంకటరమణి కోర్టుకు తెలిపారు. అయితే కొలీజియం సిఫారసు చేసిన జాబితాలో బడ పేర్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని వెంకటరమణి జస్టిస్ ఎస్.కె.కౌల్, ఎ.ఎస్.ఓకాలతో కూడిన ధర్మాసనానికి తెలిపారు. ఈ కేసు విచారణను కోర్టు వచ్చేనెల 3వ తేదీకి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు పదోన్నతి కోసం జస్టిస్ పంకజ్ మిథాల్, సంజరు కరోల్, రాజస్థాన్, పాట్నా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులతో సహా ఐదుగురు పేర్లను డిసెంబర్ నెలలో సిజెఐ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన సంగతి తెలిసిందే.

ఉత్తరాదిలో చలులకు...

ఒక్కరోజులో 25 మంది మృతి

న్యూఢిల్లీ జనవరి 6 (యుఆర్ఎల్) దేశంలోని పలు ప్రాంతాలను చలివణి వణికిస్తోంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు స్థాయి భారీగా పడిపోతోంది. దిన రీతమైన చలుది గాలులు వీస్తున్నాయి. పొగమంచు దట్టంగా అలుముకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి కారణంగా ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లో గురువారం ఒక్కరోజే ఏకంగా 25 మంది మరణించారు. వీరంతా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌కారణంగా మృతి చెందినట్లు నివేదికలు వెల్లడిరచాయి. వీరిలో 17 మంది ఎలాంటి వైద్య సహాయం అందక ముందే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు తెలిపాయి. తీవ్రమైన చలి కారణంగా రక్తపోటు ఒక్కసారిగా పెరిగి రక్తం గడకట్టడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌లు వస్తున్నాయని వైద్యులు తెలిపారు. ఒక్కోలోని కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకుడు మాట్లాడుతూ, చలని వాతావరణంలో గుండెపోటు మృదుల్లకు మాత్రమే పరిమితం కాదు. యుక్తవయసులో ఉన్న వారు కూడా గుండెపోటుకు గురైన సందర్భాలు ఉన్నాయి. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెచ్చటి వాతావరణంలో ఉండాలి. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలి' అని తెలిపారు. కార్డియాలజీ ఇన్‌స్టిట్యూట్ కంట్రోల్ రూం ప్రకారం, గురువారం ఒక్కరోజే 723 మంది హృద్రోగులు ఎమర్జెన్సీ, ఓపీడీకి వచ్చారు. వీరిలో పరిస్థితి విషమంగా ఉన్న 41 మంది రోగులు ఆసుపత్రిలో చేరారు. అనంతరం చికిత్స పొందుతున్న ఏడుగురు హృద్రోగులు చలి కారణంగా ఆరోగ్యం విషమించి మృతి చెందారు.

సత్యనాదెల్లతో..

బిజినెస్ బిర్యాని కోసం మాట్లాడాను

మొదటిపేజీ తరువాయి...

ఆ టీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఇండియా టూర్‌లో ఉన్నారు. రెండు రోజుల క్రితం ఆయన ప్రధాని మోదీని కలిశారు. ఆ తర్వాత బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంపై త్వరలో....

అమిత్‌షా ఛార్జ్‌షీట్

మొదటిపేజీ తరువాయి...

పేరులో ఓట్లు దండుకున్న కేసీఆర్, రైతుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. రాబోయే మూడు నెలల్లో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. పల్లె పల్లెకు బీజేపీ పేరుతో రైతు సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. కేసీఆర్ హటావో తెలంగాణ బచావో నినాదంతో.. మిషన్ 90లక్ష్యంగా ముందుకెళ్తామని చెప్పారు. ఏప్రిల్‌లో కేసీఆర్ ప్రభుత్వంపై అమిత్‌షా చార్జ్‌షీట్ విడుదల చేస్తారని తెలిపారు. సంక్రాంతి తర్వాత ప్రజా సమస్యలపై మేధావుల సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. తెలంగాణను కాపాడుకోవటం కోసం మేధావులు, కవులు, కళాకారులు స్పందించాలని కోరారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న కేసీఆర్ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. రైతుబంధు పేరు మీద కేసీఆర్ ప్రభుత్వం బడా బాబులకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. మోదీ నాయకత్వంలోని కేంద్రం మాత్రమే రైతులకు న్యాయం చేస్తోందని లక్ష్మణ్ తెలిపారు.

కిషన్ రెడ్డివి అన్నీ..

అబద్ధాలే..

మొదటిపేజీ తరువాయి...

తెలిపారు. రూ. 30 వేల కోట్లతో దామరచర్లలో అల్ట్రా మెగా పవర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ టీఆర్ఎస్‌గా మారింది. దేశాన్ని బాగు చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చే నిధులు రాకపోతే నోరు కూడా మెదపని సన్నాసులు బీజెపి నాయకులు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని కుట్రలు చేస్తున్నది బీజేపీ అని మండిపడ్డారు. బిజెపి వల్ల ఒక దళితుడిగాని, ఒక గిరిజన వ్యక్తిగాని బాగుపడ్డ దాఖలాలు లేవు అని స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రతి ప్రగతి ద్వారా అద్భుతంగా పల్లెలు బాగు పడ్డాయి. భారతదేశంలోనే తెలంగాణ గ్రామ పంచాయతీలు గొప్ప గుర్తింపు తెచ్చుకున్నాయని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత హుజూర్‌నగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. ఎవరి వల్ల రాష్ట్రం ముందుకు పోతుందో ప్రజలే గమనించాలని సూచించారు. టీఆర్ఎస్ టీఆర్ఎస్‌గా మారింది.దేశాన్ని బాగు చేయాల న్నదే కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

మొదటిపేజీ తరువాయి..

అర్ధరాత్రి దాటినా ఆయన ఇంటి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటు కామారెడ్డి పట్టణంలో టీజేఏసీ నేతలు బ్రైట్ కార్నర్ నిర్వహించారు. స్వచ్ఛందంగా షాపులు బంద్ చేయాలని వ్యాపార, వాణిజ్య వర్గాలను కోరారు. రైతుల భూములపై స్పష్టత ఇచ్చే వరకూ ఉద్యమాన్ని ఆపేదిలేదని టీజేఏసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. మరోవైపై బైక్ ర్యాలీ చేపట్టిన టీజేఏసీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపై చనిపోయిన ఎల్లారెడ్డి రైతు పయ్యాల రాములు కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించనున్నారు. ఇప్పటికే కామారెడ్డి బంద్ కు టీజేఏసీ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. కామారెడ్డి మున్సిపాలిటీ కొత్త మాస్టర్ ప్లాన్ ప్రపోజల్స్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతు న్నాయి. కామారెడ్డి టౌన్, పిలీస గ్రామాలు అర్బూర్, అర్బూర్ ఎల్లారెడ్డి, బిర్కొర్, ఇల్చిపూర్, దేవునిపల్లి, లింగాపూర్, సరంపల్లి, పాతరాజంపేట, రామేశ్వర్‌పల్లి కలుపుకొని 61.5 చదరపు కిలోమీటర్ల పరిధిలో సంబంధించి డ్రఫ్టింగ్ చెందిన ఒక కన్సల్టెన్సీ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. దీంతో డ్రాఫ్ట్ రిలీజ్ చేసిన అధికారులు 2023 జనవరి 11 వరకు అభ్యంతరాలు వెళ్ళుకునేందుకు అవకాశం ఇచ్చారు. ప్లాన్‌లో ఇక్కడ 8.5 శాతం ఏరియా 1,200 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ కేరు ప్రతిపాదించారు. ఇందులో దాదాపు 900 ఎకరాలు నేషనల్ హైవే పక్కన..టౌన్ కు దగ్గరగా ఉన్న భూములే ఉన్నాయి. ఇందులో ఎక్కువగా చిన్నా పంటలు పండే భూములు ఉండడంతో అయా గ్రామాల రైతులు అందోళనకు దిగారు. ఇండస్ట్రియల్ జోన్‌లో ఇండ్ల నిర్మాణానికి పరిమిషన్ రాదని, నిర్మాణాలకు బ్యాంకులు లోన్లు కూడా ఇవ్వవని, ఫలితంగా భూములు విలువ తగ్గుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరిని ప్రదించకుండా తమకు చెప్పకుండా మాస్టర్‌ప్లాన్ ఎలా తయారు చేస్తారంటూ రైతులు నిలదీస్తున్నారు. 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదన మీదా రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నయకులు వెంచరుకు ఉపయోగపడేలా ఈ రోడ్డు ప్రపోజ్ చేశారని, దీని వల్ల తమ విలువైన భూములు పోతాయని అంటున్నారు. దీంతో అయా గ్రామాల రైతులు బక్క కార్యాచరణ కమిటీగా ఏర్పడి అందోళనలు ప్రారంభించారు. మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా, కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఫిరూర్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇంటి ముట్టడి, భిక్షాటన వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం నుంచి మున్సిపల్ ఆఫీస్ ఎదుట నిరసన దీక్షలు చేస్తున్నారు. అధ్యయ ఎల్లారెడ్డి రైతు రామాలు అత్మహత్య చేసుకోగా బుధవారం దెబ్‌బాడీతో అందోళన చేశారు. గురువారం రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కామారెడ్డి కలెక్టరేట్ ముందు ధైర్నాయించారు. పోలీసుల అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. పలువురు గాయపడ్డారు. కొందరు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. ర్యాలీలు, ధర్నాలతో దాదాపు 10 గంటల పాటు కామారెడ్డి పట్టణంలో ట్రైటెన్షన్ వాతావరణం నెలకొంది. నెలరోజులుగా అందోళన చేస్తున్నా ఎవరూ పట్టించుకోక పోవడం, తన భూమి ఇండస్ట్రియల్ జోన్‌లోకి పోతే తనకు సమస్య జరుగుతుందన్న అవేదనతో రామాలు అనే రైతు బుధవారం అత్మహత్య చేసుకోవడంతో నర్సారుపై రైతులు కన్నెర్ర చేశారు.

..వింటే పోలీసులకు జైలు తప్పదు

మొదటిపేజీ తరువాయి..

మస్రెంది. ఇక్కర అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మాట్లాడుతున్నా. రాజ్యాంగం రాసింది సైకో జగన్ రెడ్డి కాదు. అంబేద్కర్ అని తెలుసుకోవాలి. జగన్ ఎప్పొసొరం వ్యవహరిస్తే కుదరదు. జగన్ పాలనలో రాష్ట్రం 40 ఏళ్ల వెనక్కి పోయింది. రాష్ట్రంలో ఎక్కువ కాలం సీంగా ఉన్న నాకు గౌరవం ఇవ్వని ఈ సీం జగన్ రెడ్డి మాటలు వింటే పోలీసుల జైలుకు పోతారు. ఇంత ఫ్రెయిల్ అయిన సీంను ఎప్పుడూ చూడలేదు. ఏమి చేశారని ఈ సీంకు జనం ఓట్లు వెయ్యాలి..?అన్ని రంగాల్లో విధ్వంసం. ప్రజల బతుకు భారం అయ్యింది. సంగసవల్లిక కూడా పొయగు రాష్ట్రం మందు వస్తోంది. ఈ వ్యాపారం చేసేది కూడా వైసీపీ నేతలే. రాష్ట్రంలో పిల్లలు గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడారు. విశాఖను డ్రగ్స్ రాజధాని చేశారు. అందుకే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని కార్యక్రమం పెట్టాను. నాడు పాది పరిశ్రమకు మద్దతు ఇచ్చాను. ఇప్పుడు ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా పాడి పంట ఉంది. వైసీపీ మచ్చక కుంచలో ఒక్క పన్లైనా చేశారా? ఈ ఖాళీ ఒక్క పన్లైనా జరిగిందా? ఈ ప్రాంతంలో మళ్ళు కొండను ఎంతో అభివృద్ధి చేశాం. ఈ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. అందుకే సైకో పోవాలి సైకిల్ రావాలి. చరిత్రలో ఫ్రెయిల్ సీఎం జగన్ మోహన్ రెడ్డి. పోలీసుల మెడల మీద కత్తి పెట్టి వాళ్లతో అక్రమాలు చేయిస్తున్నారు. పట్టాదారు పాస పుస్తకం మీద జగనన్నం పట్టించే జగన్ బొమ్మ ఎందుకు? ప్రజల ఆస్తుల మీద దరిద్రపు బొమ్మలు ఎందుకు? ఉద్యోగుల జీతం వస్తే చాలు అనే స్థితికి మచ్చాడు. నాళ్ళ చక్కుల్స్ పోయాయి. కిప్పం కోసం చంద్రిగిరా సీళ్ళు తెచ్చే ప్రయత్నం చేశారు. ఆ చేపలు కూడా ఈ ముఖ్యమంత్రి ఆపేశారు. కుప్పంలో నేను ఇల్లు కట్టుకుంటూ ఉంటే అనుమతి కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? గ్రానైట్ వ్యాపారం నుంచి 50 కోట్లు వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే ఫైన్ కట్టాలి అంటున్నారు. ఎవరూ కమిషన్ ఇవ్వాల్సిన పనిలేదు. అవసరం అయితే వ్యాపారులు కోర్టుకు వెళ్ళండి. నేను మీకు అండగా ఉంటాను" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో ప్రసంగించారు. మొత్తమ్మీద టీడీపీ అధినేత కుప్పం నియోజకవర్గ పర్యటన వాడివేడిగా సాగింది. వైసీపీ ప్రభుత్వం, పోలీసుల లక్ష్యంగా చంద్రబాబు ప్రసంగాలు సాగాయి. ఈనెల 9వ తేదీన కూడా చంద్రబాబు పర్యటన ఉంది. ఆ రోజు కూడా ఆయన సుష్ణం చేశారు. తాము అధికారంలోకి రాగానే లెక్కలు సరిచేస్తామన్న కోణంలో భూటు హెచ్చరికలు చేశారు. కాగా, ఈ సాయంత్రం పర్యటన ముగింపు సూచిస్తూ చంద్రబాబు గుడుపల్లి మండలం సంగనపల్లి నుంచి బెంగళూరు పయనమయ్యారు. అక్కడినుంచి హైదరాబాద్ వెళతారు.

వేములవాడలో వంద కోట్ల భూ కుంభకోణం

ఆరోపణలు చేసి విదేశాలకు వెళ్లిపోయిన ఎమ్మెల్యే చెన్నమనేని పూర్తి ఆధారాలతో మున్సిపల్ కమీషనర్ కు కాంగ్రెస్ ఫిర్యాదు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

వేములవాడ,జనవరి06 (యుఆర్ఎల్) వేములవాడలో 100 కోట్ల భూ కుంభకోణం జరిగిందని ప్రకటించి వాటికి సంబంధించిన వివరాలు బయట పెట్టకుండా ఎమ్మెల్యే చెన్నమనేని విదేశాలకు వెళ్లిపోయారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆరోపించారు. భూ కుంభకోణం చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా జర్మనీ దేశానికి వెళ్లి పోయారని,దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. శుక్రవారం వేములవాడ మున్సిపల్ కమీషనర్ అన్నేష్ కు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్తి ఆధారాలను అందజేశారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు నెల రోజుల క్రితం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని,అధికార పార్టీలో ఉంటూ అరోపణ చేయడమే కాకుండా వాటిని నిరూపించకుండా, భూ కబ్జాదారులపై అమీనీ అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై,నిందారోపణలు చేస్తూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీని, మమ్మల్ని బద్నాం చేసి, రాదోవ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు స్థానిక ఎమ్మెల్యే, అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో గల సుమారు 140 గుంటల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను,హుస్సేన్ ఆధారాలతో మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు.భూ కబ్జాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని,మేము ఫిర్యాదు చేసిన కేవలం 30 శాతం మాత్రమేనని,ఇంకా 70 శాతం అక్రమాలు జరిగాయని, వాటిపై అధికార పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యే బయటపెట్టాలని లేని యెడల అట్టి వివరాలను మేమే వెలుగులోకి తీసుకొచ్చి బహిరంగంగా వెల్లడిస్తామని ఆయన అన్నారు. విద్యుత్ సహకార సంస్థ(సెస్)లో అమీకి అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ చేపట్టాలని సహ రిజవరీ చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే రమేష్ బాబు మాట నిలబెట్టుకోవాలని అది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని,అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వారిలో అది శ్రీనివాస్ పాటు జడ్పీ చైర్మన్ పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణాకు వేలం పాట

12 లక్షలకు పలికిన వేలంపాట,
నేతలకు ట్రిప్పు నాలుగు వందలు
రవాణా సొలభ్యానికి
జెసెబితో రహదారి విస్తరిం
పదుల సంఖ్యల ట్రాక్టర్లతో
వందల ట్రిప్పులు ఇసుక రవాణా
మైనర్ డ్రైవర్లు..రాష్ డ్రైవింగ్
ఇసుక ట్రాక్టర్ ల మోతకు మతికోపోతున్న ప్రజలు
అగ్రిక్లర్ వాహనాలకు
వ్యాపార అసుమతులేలా..?
నభదరవలు నీళ్ళపాలు..ఇసుక దొంగలపాలు

నర్సింహంపల్ పీట, జనవరి 6 (యుఆర్ఎల్) పుచబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం లోని జయపురం కొమ్ములవంచ గ్రామ శివారులోని ఆకేరు వాగులో అక్రమ ఇసుక తరలిస్తున్నారు. రాజకీయ బలుకుబడి ఉన్న ఇసుక దళారులు అసుమతుల పేరుతో ఇసుక దందా కొనసాగిస్తుండగా, మరికొరరు అసుమతులు లేకుండా రాత్రివేళలో వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సాధారణంగా ఇళ్ల నిర్మాణదారులు, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని చలానా చెల్లించాలి.సాధారణంగా అసుమతులున్న సమయంలో ఒకటి రీసుకొని నాలుగు తరలిస్తుంటారు.కానీ ఎలాంటి అసుమతులు అధికారులు జారీచేయకున్నా మండల కేంద్రాల గుండా ఇసుక రవాణా జరుగుతున్నా దోద్దూ పూస్తున్నారే తప్ప అరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా దారులతో అధికారులు చేతులు కలపడంతోనే అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతుందని మండల

ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.మండల కేంద్రంలో గతంలో పదైనాలేని ఇసుక రవాణా ట్రాక్టర్లు 40 పైగా సదుస్తుండడం ఇసుక దందాకు నిలువెత్తు సాక్ష్యం . ఇసుక అక్రమ రవాణాకు రాత్రి కొన్ని ఎక్లూగా డబుల్ బెడ్ రూమ్ ల పేరు చెబుతున్నా ,వాటి నిర్మాణానికి ఉపయోగించే ఇసుక కన్నా అక్రమ వ్యాపారానికి వాడుతున్న ఇసుకే ఎక్కువగా ఉంది. ఇది ఇలా ఉండగా ఆకేరు వాగు నుంచి నిశ్చిత పదుల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు రెవెన్యూ టీఐజన్లకు జిల్లా కేంద్రానికి రవాణా జరుగుతున్నా రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులు ఇసుమంతైన ఇటువైపు కన్నెత్తి చూడని వైనం పై ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి .ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోని పలువురు కోరుతున్నారు. మండలంలోని ఇయపురం గ్రామంలో ఆకేరు వాగులోఇసుక కోసం 12 లక్షల రూపాయలకు వేలం పాట పాడినారు. కానీ అధికారులకు తెలియకుండా రహస్యంగా వేలం పాట వేశారు జయపురం గ్రామంలో ఒక ట్రాక్టర్ కు,400 డబ్బులు వసూలు చేస్తున్నారు కానీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేలం పాట పాడిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరారు.

తెలంగాణ సంక్షేమ పథకాలన్నీ ఆదర్శం

రైతుబంధుతో కెసిఆర్ పక్షపాతిగా నిలిచారు

జనగామ,జనవరి6 (యుఆర్ఎల్) దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు తెరాస పార్టీలో చేరడంతో వివక్షాలకు దిమ్మతోచే విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదచల్లి ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు అభివృద్ధికి సహకరించి బంగారు తెలంగాణ నిర్మాణానికి పాటుపడాలని హితవు పలికారు. దళితుల అభున్నతి, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ దళితుల ప్రక్షపాతిగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని కొనియాడారు. రైతుబంధు అమలులో మనసున్న మారాజు కేసీఆర్ అన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తున్న ఘనత దేశంలో తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. ఉచిత విద్యుత్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్రం చరిత్ర పుటల్లో నిలిచిపోనుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాల హయాంలో లేని విధంగా టీఆర్ఎస్ పాలనలో దళితులకు అన్నిరంగాల్లో పెద్దపీట వేస్తున్నారని, దళితులను సామాజికంగా తలెత్తుకునేలా పదవులు అందిస్తున్నారని అన్నారు. దుగాల నేలా పదవులు అందిస్తున్నారని అన్నారు. దుగాల సహకారంతో కేసీఆర్ పట్ల సార్వ మహుతుందన్నారు.

వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలి

సూర్యాపేట జిల్లా, జనవరి 6 (యుదార్థవాది) : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉన్న ప్రాంత స్థలాలను (వీక్షవాదివిలను) రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు భక్షించే విధంగా తయారయ్యారని గతంలో ముఖ్యమంత్రి కే.సి.ఆర్, మైనారిటీ సంక్షేమ మంత్రి మహమూద్ అలీ కి జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని అయినా నేటి వరకు వక్ఫ్ బోర్డ్ ఆస్తులు వాటికి సంబంధించిన మాన్యాలను పరిరక్షించలేదని సంబంధిత కలెక్టర్ ఆర్డీఓ మరియు తహశీల్దార్‌కి విన్నవించుకున్నా మాటుబంటి సంబంధంలేనివి చేతులు దులుపుకుంటున్నారని ముజావర్ (ముతావల్లి) మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ షేక్ సైదా తెలిపారు. ఇప్పుడైనా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ఇచ్చిన హామీలు అమలు పరిచే విధంగా వక్ఫ్ ఆస్తులను కాపాడుతూ, వాటిని రక్షించడానికి వక్ఫ్ బోర్డ్ ద్వారా గుర్తించబడిన ముజావర్ (ముతావల్లి)లను అధికారికంగా నియమించి వారికి గౌరవవేతనం ఇవ్వాల్సిందిగా కోరారు. హిందూ ముస్లింలు ఐక్యంగా కలిసిమెలిసి ఆనందంగా ఘనంగా జరుపుకునే పండగ పీర్లపండగ లని అలాంటి పండగకు కేవలం హైదారాబాద్ లో మాత్రమే నిధులు మంజూరు చేస్తున్నారని అలాకాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రమంతటా ఈ పీర్ల పండగ జరుపుకునే విధంగా నిధులు మంజూరుచేసి తెలంగాణ సంస్కృతిని కాపాడాలని మంత్రి కేటీఆర్ కు మెయిల్, ఫ్యాక్స్ లాట్ఫర్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 549 పీర్లవారివిడిలు ఉండేవని చాలా పోట్ల అవి శిథిలావస్థకు చేరగా, మరికొన్ని కట్టాలకు గుర్తే ఇప్పుడు కేవలం 180 పీర్లవారివిడిలు మాత్రమే ఉన్నాయన్నారు. వీటిలో కూడా ప్రస్తుతం ఉన్న ముజావర్ల (ముతావల్లి) వారి సొంత ఖర్చులతో పీర్లపండగ ఘనంగా నిర్వహిస్తున్నారని, కట్టాలకు గుర్తైన పీర్లవారివిడిల గురించి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఈ విషయాన్ని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. శిథిలావస్థకు చేరిన వాటి స్థానంలో నూతన పీర్లవారివిడిల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, కట్టాలకు గుర్తైన వాటిని రక్షించి స్థానిక ముజావర్ ఆధీనంలో ఉండే విధంగా సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీ చేయగలరని పీర్ల ముజావర్లకు ప్రభుత్వ పరంగా న్యాయం చెయ్యాలని కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల సేవలు

- **30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ**
- **వ్యవసాయాన్ని పండుగ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్**

ధర్మారం, జనవరి 6 (యుదార్థవాది) : పేదల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న అనేకమైన పేదల ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు అన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హారీష్ రావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి ధర్మారం మండలం నంది మేదారంలో 7 కోట్ల 32 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మంత్రి హారీష్ రావు మాట్లాడుతూ...ధర్మారం మండలం నంది మేదారం గ్రామంలో తనకు చాలా దగ్గర సంబంధం ఉందని, నీటిపారుదల శాఖ మంత్రిగా 50 సార్లు గ్రామంలో పర్యటించడం జరిగిందని, కాలేశ్వరం ప్రాజెక్టు పూర్తి కావడంలో కొప్పుల ఈశ్వర్, జక్కని ప్రజల సహకారం కీలకమని మంత్రి పేర్కొన్నారు.ఆసుపత్రి నిర్మాణానికి ఆరు ఎకరాల భూమి దానం చేసిన శ్రీధర్ రావు,నర్సింగ్ రావు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నవీన్ రావ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో అధిక తాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్నా యని, వీటిని మరింత పెంచాల్సిన బాధ్యత మనపై ఉందని, ఆశా కార్యకర్తలు తమ పరిధిలో అధికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా పనిచేయాలని మంత్రి సూచించారు.సిజేరియన్ ఆపరేషన్ వల్ల చాలా నష్టాలు ఉన్నాయని, సిజేరియన్ల తల్లి బిడ్డల ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. సాధారణ ప్రసవాలతో తల్లి బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మంత్రి తెలిపారు. సిజెరియన్ వల్ల తల్లి భవిష్యత్తులో పాలు పనులు చేసుకోలేక పోతుందని, పుట్టిన వెంటనే బిడ్డలకు తల్లి తొలిగుట ముర్రే పాలు తాగించలేని, లేకుంటే వారి ఎదుగుదల పై ప్రభావం చూపుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయమూర్తి పోంగేటి నవీన్ రావ్,పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్,పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేతకాని, ఎమ్మెల్యే దాసు మనోహర్ రెడ్డి, డిసిసిఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,డి.సి.హెచ్.ఎస్. శ్రీధర్, ధర్మారం జడ్పీటీసీ పూస్కూర పద్మాజ జితేందర్ రావు,ఎంపిపి ముత్యాల కరుణశ్రీ బలరారెడ్డి, గ్రామ సర్పంచ్ సామంతుల జానకి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా టిఎస్ఆర్ ట్రస్టు

- **టిఎన్ఆర్ ట్రస్టు సేవలు మరింత విస్తరించాలి**
- **బేద బుడగజంగాల ఇబ్బందులను గుర్తించడం అభినందనీయం**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

కొత్తగూడెం, జనవరి 6 (యుదార్థవాది) : పేద ప్రజలు,కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తున్న టిఎన్ఆర్ ట్రస్టు ముందుకు సాగుతోందని, పీరి సేవలు మరింత విస్తరించి ట్రస్టు అంచన లక్ష్యాలను చేరుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.లక్ష్మి దేవిపల్లి మండల పరిధిలోని బేద బుడగజంగాలకు కాలిలీనీ మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం టీఎన్ఆర్ ట్రస్టు రూ.2లక్షలు సహకారం అందించారు. ఇట్టి సహాయాన్ని శుక్రవారం కాలనీ కమిటీకి అందించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రజలు కరోనా, లాక్డౌన్ కష్టాలు పడుతున్న పరిస్థితిలో తామున్నామని టీఎన్ఆర్ ట్రస్టు ముందుకు వచ్చి ఎన్నో సేవలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. తన తండ్రి తాండ్ర నాగేశ్వరరావు పేరుతో టిఎన్ఆర్ ట్రస్టును స్థాపించిన ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు జిల్లా వ్యాపితంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛంద సేవా సంస్థలు పేదలకు అండగా నిలవాలని, ఎలాంటి సౌకర్యాలు లేని మారుమూల ఏజెన్సీ గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. ట్రస్టు అందించిన ఆర్థిక సాయంతో నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కూనంనేని కోరారు. బుదగ జెంగాల కాలనీ పేదల ఇబ్బందులను గుర్తించి మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనిని, ట్రస్టు కో-ఆర్గనైజర్ నవీనమ్మర్ల బుదగజెంగాల కాలనీ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, టిఎన్ఆర్ ట్రస్టు కో-ఆర్గనైజర్ నవీనమ్మర్ల కుమార్, ఏరియా సిపిఐ కార్యదర్శి మంద గాబ్రియల్, బుదగ జెంగాల కాలనీ కమిటీ సభ్యులు పి.శంకర్, దుబ్బాటి సారయ్య, తుర్లాటి వీరన్న, టి.క్రీమ, తూర్లాటి రాజు, సాంబయ్య, టి.రామారావు, బస్తం లక్ష్మి, సులోచన, యాకమ్మ దితరులు పాల్గొన్నారు.

తిమ్మనాయుని పేటలో ఇదేం కర్మ

కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ముఖ్య నాయకులు

కొలిమిగుండ్ల, జనవరి 6 (యుదార్థవాది) కొలిమిగుండ్ల మండలంలోని తిమ్మనాయుని పేట గ్రామంలో, ఇదేంకర్మ మహాప్రస్థానికి అనే కార్యక్రమాన్ని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలపై వారు ప్రజలకు వివరించారు. ఆగస్ టోపాలి ప్రైజ్ లాగా అనే నినాదాన్ని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లారు. 200 రూపాయలు ఉన్న పింఛన్ను 2000 రూపాయలకు పెంచిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీ దేనని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లస్టర్ ఇంచార్జి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, కలవటాల కృష్ణ రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి,కోటపాటి శివరామిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు గోపాల్, గిరి, బాలు, బాల సుబ్బరాయుడు, సుబ్బరాయుడు, ఇంకా ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కీసర గుట్టను అభివృద్ధి చేయాలి

మాతా చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో
టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి

కీసర, జనవరి 6 (యుదార్థవాది) : కీసరగుట్ట ను చేంచేసి ఒక శ్రీ భవని రామలింగేశ్వర స్వామి దేవాలయ మాతా చైర్మన్ గా ఉ శ్రీకాంత ఈతాకం రమేష్ శర్మ ప్రమాణ స్వీకారం చేసి,భార్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి టీపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని, వేద పండితులచే ఆశీర్వచనం అందుకుని,మాతా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి, భార్యతలు తీసుకున్న రమేష్ శర్మని అభినందించి, ఆ రామలింగేశ్వరుని ఆశీస్సులతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరి వర్ధన్ రెడ్డితో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తటాకం అభిలాష్ శర్మ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నానా వత్ సురేష్ నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బి బ్లాక్ అధ్యక్షులు కుర్రి మహేష్, కీసర మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముదుగు ముత్యాలు,కీసర మండల నాయకులు ఊడ్ల రవీందర్, తటాకం వెంకటేష్ శర్మ,తటాకం ఉమాపతి శర్మ, నల్ల మధుసూదన్ రెడ్డి, దయానంద్ గౌడ్, కందాల సత్తిరెడ్డి, ముద్దం వెంకటేష్ యాదవ్,కందాడి శివారా రెడ్డిరాజు యాదవ్,ఘనపు చారి,పోచారం మున్సిపల్ నాయకులు వెంకటేష్,పీర్జాదిగూడ, ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగా రాజా,నాగులబల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ సీజే

తిరుపతి, జనవరి 06 (యుదార్థవాది) : సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ శుక్రవారం సాయంత్రం కుటుంబ సమేతంగా తిరుచానూరు.శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అలయం ఎదుట టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం జస్టిస్ ఎన్వీ రమణకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి మొక్కుకున్న అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు అమ్మవారి శేషవస్త్రంతో సన్మానించి వేద ఆశీర్వాదం చేశారు.అనంతరంఆశీర్వాద మండపంలో జస్టిస్ రమణకు వైవి సుబ్బారెడ్డి అమ్మవారి ప్రసాదాలు అందజేసి వస్త్రంతో సన్మానించారు. జిల్లా జడ్జి వీరాజు,ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, విజివోమనోహర్,ఆగమసలహాదారులుకృష్ణమాచార్యులు, పాల్గొన్నారు.

పిటి డ్రస్సులు అందజేసిన ఎస్పీ

వికారాబాద్, జనవరి 06 (యుదార్థవాది) : వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి బారతులను సహాయపడే విధంగా తక్షణ సహాయం కొరకు కే టీం భరోసా సెంటర్ ల పొస్టర్ విడుదల చేశారు. అనంతరం ఏతర్ సిబ్బందికి పీటీ డ్రెస్ లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ భరోసా సిబ్బంది, అర్ధ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 4 మెటీరియల్ ను ఆవిష్కరించిన చిగుళ్లపల్లి

వికారాబాద్ టౌన్, జనవరి 06 (యుదార్థవాది) : వికారాబాద్ పట్టణంలో ప్రముఖ స్టడీ సర్కిల్ గా పేరుగాంచిన ఏకే ఆర్ స్టడీ సర్కిల్ గ్రూప్ 4మెటీరియల్ను వికారాబాద్ మున్సిపల్ వైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్మున్సిపల్కార్యాలయంలోనితనచాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రమణమీడియాతో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లకు ఏకేఆర్స్టడీసర్కిల్ ఆత్యుత్తమ శిక్షణ ఇస్తుందని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న ప్రతి విద్యార్థి విజయం సాధించినప్పుడే తమకు నిజమైన ఆనందమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకేఆర్స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.వి రమణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, ఆర్టీ శివ, ఏతా రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

గార్ల, జనవరి 6 (యుదార్థవాది) : గార్ల మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ శ్రీమతి చౌహాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలపై ఏకరువు పెట్టారు వివిధ శాఖలకు చెందిన అధికారులను సమస్యలపై ప్రజాప్రతినిధులు నిలదీశారు. తొలుత.ఈ సమావేశానికి మొత్తం 29 శాఖల అధికారులు తమ పూర్తి ప్రగతి నివేదికను సమర్పించాల్సి ఉండగా కేవలం 22 శాఖల అధికారులు మాత్రమే హాజరు కావడంతో మిగతా శాఖల అధికారుల గైర్హాజరుపై ఎంపీటీసీలు సర్పంచ్ లు ప్రశ్నించడంతో స్పందించిన ఎంపీడీఓ సమావేశానికి రాని శాఖల అధికారులకు నోటీసులు పంపిస్తామని చెప్పడంతో శాంతించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి రామారావు తన ప్రగతి నివేదికని చదివి వినిపించారు. సీతంపేటలో దాదాపు 15 లక్షల రూపాయలతో గోపాల మిత్ర భవనం నిర్మించి చాలా సంవత్సరాలు కావస్తున్న ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదని ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి ప్రశ్నించగా స్పందించిన పశుసంవర్ధక శాఖ అధికారి గోపాల మిత్ర అసిని పల్లెల్లో ఇంటింటికీ తిరిగి వైద్యం అందివడం కోసం పిల్చాలు చేసినవని సీతంపేటలో గోపాలమిత్ర ప్రతినిధి ఇంటింటి వెళ్ళి వైద్యం అందిస్తున్నారని దాని వలనే సమాయానికి కార్యాలయంలో అందుబాటులో ఉండలేకపోతున్నారని అమ్మారు. సర్వసభ్య సమావేశంలో యంపిపితోపాటు జడ్పిటిసి జాటోత్ రూప్సి లక్ష్మీబాయి, గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల స్పెషల్ అధికారి వెంకటరెడ్డి, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార రామ విభిన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ లు ఎంపిటీసిలు అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కామారెడ్డి రైతాంగ పోరాటానికి మద్దతు తెలపండి

CPIML ప్రజాపంథా ఆర్మూర్

ఆర్మూర్, జనవరి 6 (యుదార్థవాది) : కామారెడ్డి రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఆర్మూర్ లోని కుమార్ నారాయణ భవన్ లో సిపిఎం ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వి.ప్రకాశ్,, నాయకులు బి.దేవరం మాట్లాడుతూ గత నెల రోజులుగా కామారెడ్డి రైతాంగం మాతన మాస్టర్ ప్లాన్ ని వ్యతిరేకిస్తూ రెండు పంటలు పండే సాగు భూములను పారిశ్రామిక జోన్‌గా ప్రకటించాటానికి నిరసనగా రైతులు ఉద్యమిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రైతాంగాన్ని అశేష ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారు, తప్ప వీరిద్దరి విధానం ఒకటేనని సిపిఎంఎల్ ప్రజాపంథా భావిస్తుంది. తమకు బువ్వ పెట్టే వ్యవసాయ భూములను ప్రభుత్వం దొర్లన్యంగా లాక్కుంటుందని భయపడే రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఈ ఆందోళనకు ప్రధాన కారణం.ఈ నేపథ్యంలో గత నెల రోజులుగా కామారెడ్డి జిల్లా సమీప గ్రామాలని పారిశ్రామిక జోన్‌గా ప్రకటించాడానికి, మాస్టర్ ప్లాన్ రూపొందించ వదనికి, ప్రభుత్వ విధివిధానాలను పాటించకుండా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా, రైతులను మోసం చేస్తున్నారని గర్తు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని, పారిశ్రామిక జోన్ ప్రకటనను విరమించుకోవాలని. జనవరి 5వ తేదీన చేలాదిమంది రైతాంగం కలెక్టర్ కార్యాలయానికి తరలి రావడంతో కలెక్టర్ గారు కనీసం ప్రతినిధి బృందాన్ని సైతం అనుమతించకుండా, తమ డిమాండ్లు వినకుండా కలెక్టర్ గారు ముందిగా ప్రయత్నించడం తో సుమారు 8 గంటలు కలెక్టర్ కార్యాలయం ముందే రైతాంగం నిరసన వ్యక్తం చేశారు. కానీ కలెక్టర్ గారికి దయలేని మనోనూభావడిగ పోలీసులే లాఠీచార్జ్ చేయించిన ఘటన అప్రజాస్వామిక చర్యగా ఉద్యమనికి సంఘీభావం తెలియజానికి వచ్చిన రాజకీయ నాయకుల్ని, అరెస్టు చేయడం, వరి నియంత్ర పోకడలకు అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా స్వచ్ఛందంగా జనవరి ఆరవ తేదీన వ్యాపార వర్గాలు, రైతులు బంద్ కు పిలుపునిచ్చాయి.. గ్రామీణ ప్రాంతం నుంచి రైతు చిహ్నమైన అభిపచ్చ కండువాలు వేసుకొని ఆసుప్రతికి వచ్చిన, ఇతర అనుసరాలకు కామారెడ్డికి వచ్చిన అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం ఏ మేరకు సమంజసమని కామారెడ్డి ఎస్పీ ని మేము ప్రశ్నిస్తున్నాం.. అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని, పెట్టిన కేసులు ఉపసరింపుకోవాలని సిపిఎంఎల్ ప్రజాపంథ డిమాండ్ చేస్తుంది,, లేనియెడల రాజకీయాల కతీతంగా ఐక్య ఉద్యమాన్ని నడపాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం. ఈ పత్రికా సమావేశంలో బట్ట కిసాన్, శేఖర్, రాజన్న, ఎం.నరేంద్ర ఎల్.అనిల్ కుమార్, టాగూర్, నజీర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

మనోహరాబాద్, జనవరి6 (యుదార్థవాది) : మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డి పేట గ్రామానికి చెందిన మన్నే మహేశ్వరి (28) సంవత్సరాల వివాహిత కుటుంబ విషయంలో అత్తతో గొడవపడి తన కుమారుడు అఖిల్ 2.5 సంవత్సరాలు, కుమార్తె అక్షర 8 నెలల పాప కలిసి నిన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో లింగారెడ్డిపేట గ్రామము నుండి వెళ్లిపోయింది. అక్షరి మండి ఆమె ఏక్కడికి వెళ్ళిందో తెలియక తన సోదరుడైన రమేష్ చుట్టుపక్కల బంధువులను తెలుసుకొని గాలించి ఎక్కడ కనిపించకపోవడంతో శుక్రవారం తన అక్క మహేశ్వరి తప్పిపోయిందని సోదరుడు రమేష్ మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సందీప్ రెడ్డి తెలిపారు.

వనపర్తి, జనవరి 6 (యుదార్థవాది) ప్రతి పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం బస్తి దవాఖానలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు.శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నూతన బస్తీ దవాఖాన ను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య చికిత్సలు అందించే లక్ష్యంతో బస్తి దవాఖానలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వైద్య సేవలు తీసుకురావాలని ఆత్మకూర్ మునిసిపాలిటీ శాఖ అధ్వర్యంలో రూ.13 లక్షలతో "బస్తి దవాఖాన" ను ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన అన్నారు. అన్ని రకాల వ్యాధులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, చికిత్సలు అందించేందుకు పట్టణ ప్రాంతాలలో బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, జిల్లా అధికారులు, వైద్యాధికారులు, సిబ్బంది, ఆత్మకూరు మున్సిపాలిటీ, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పరారీలో ఉన్న నిందితుల రిమాండ్

వేములవాడ, జనవరి 06 (యుదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలంలోని అర్బహారం బస్ స్టాప్ వద్ద పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. పట్టణ ఇన్స్పెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం...జనవరి 1న రాత్రి 23.45గం.లకు ఫిర్యాదు దారులను దబ్బులకోసం ఆపి, కర్రలతో కొట్టి,డబ్బులు లాక్కొని దోపిడి చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, అప్పటి నుండి నిందితులైన గీకురు సాయి (27),రేగుల రాజశేకర్(27),గట్టు నవీన్ (25) పరారీలో ఉండగా శుక్రవారం అర్బహారం బస్ స్టాప్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దోపిడీలో వాడినబైక్‌ను సీజ్‌చేయడం జరిగిందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినిపల్లి సెస్ ఏ ఈ: రాకేష్ రెడ్డి

బోయినపల్లి, జనవరి 06 (యుదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినపల్లి మండల కేంద్రం తో పాటు విలాసాగర్, వెంకట్రావుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం 33 కెవి ఫీడర్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని,కావున వినియోగదారులు సహకరించాలని బోయినిపల్లి సెస్ ఏఈ రాకేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీ రాములును కలిసిన సర్పంచ్

వనపర్తి, జనవరి 6 (యుదార్థవాది) హైదరాబాద్ లోని నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంట్ల రాములు నివాసంలో శుక్రవారం కొత్త సూగూరు గ్రామ సర్పంచ్ జాదల వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి గ్రామంలో సోలార్ వీధి దీపాలు, హైమాస్ లైట్స్ ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకారం అందించాలని సర్పంచ్ కోరారు. అనంతరం ఎంపీ పోతుగంటి రాములును శాలువాతో సన్మానించి వినతి పత్రం అందజేశారు. నాగర్ కర్నూల్ ఎంపీ రాములు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోని సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో గ్రామ కో-ఆప్షన్ మెంబర్ డి.రవి పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన మంత్రి

వనపర్తి, జనవరి 6 (యుదార్థవాది) వనపర్తి జిల్లా కేంద్రంలోని శుక్రవారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డైరీని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు వాకిటి శ్రీధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, పెబ్బేరు మాజీ మార్కెట్ చైర్మన్ గొని బుద్ధారెడ్డి, రామ్ రెడ్డి, సత్యనారాయణ చారి, రామచంద్ర రెడ్డి, రామన్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాఘవేంద్రరావు శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని రిబ్బన్ కట్ చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం పట్టణాకు ఈరికో అట స్టేలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు, రకరకాల క్రీడలను ఆదుకోవ్వను అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలోని యువత చదువుతోపాటు క్రీడలలో రాణించి తమ ప్రాంతానికి మన జట్లకి మంచి పేరు తీసుకు రావాలనే ఉద్దేశంతో పినపాక మండల ఫ్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినందుకు ఫ్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధి, ఖాసిల్దార్ ఉషా ఠాకూర్, ఎఫ్ ఆర్ వో తేజస్విని, సీఐ రాజగోపాల్, ఎస్సై సూరి, బీఆర్ఎస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, జడ్పిటిసి సుభద్ర దేవి వాసుబాబు, శ్రీరామ్ హాస్పిటల్స్ డైరెక్టర్ శ్రీరామ్, ఫ్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ముక్కు వెంకట నర్సారెడ్డి. ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, ఎంపీటీసీలు చింతమండు సత్యం కాయం శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భవాని శంకర్,బత్తుల వెంకట రెడ్డి, ఫ్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ఫ్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రమణ, బార శంకర్, వ్యవస్థాపక అధ్యక్షులు భరత్, నాగేందర్, ప్రధాన కార్యదర్శి క్రీంఠా ఖుహస్సుల్, ఉపాధ్యక్షులు రమేష్, కట్ట శ్రీనివాసరావు, ట్రెజరర్ గంగాధర్ రెడ్డి, మహిళా ప్రధాన కార్యదర్శి సున్నం శ్రీలత, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, క్రీడా విభాగం సారయ్య, గుమసు శంకర్, రామ కృష్ణ, వినయ్, రమేష్, నరేష్, లవకుమార్, విజయ్, భాస్కర్, తదితర జర్నలిస్టులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, అధికారులు ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి కెసిఆర్ టోర్నీ

రేగ విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రీకా పోటీలు

మణుగూరు, జనవరి 6 (యుదార్థవాది) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ రేగ విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో కెసిఆర్ కప్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందగ పర్వదినాన్ని పురస్కరించుకొని మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జట్ల సూపర్ ఆపరేషన్ నిర్వహించే క్రీడ పోటీలకు వాలీబాల్ 150 టీములు, షటిల్ 100, చెస్ 100, క్యారమ్స్ 100, టీములతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు టీములు నమోదు చేసుకున్నట్లు రేగ పి.ఎ చందా హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 7 నుంచి జనవరి 13వ తేదీ వరకు క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఫ్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం కూడా అదే రోజు సాయంత్రం ఉంటుందని వారు తెలిపారు. కెసిఆర్ కప్ వాలీబాల్ మొదటి బహుమతి 50,000 రూపాయల నగదు అందజేస్తున్నామని అన్నారు. మ్యాచ్‌లు దేవీనైట్ మ్యాచ్‌లు ఆడించడం జరుగుతుందని క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కూడా కల్పిస్తున్నామని అన్నారు. క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితోపాటు, షీల్డ్ లు కూడా ఇస్తున్నామని వారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారని వారు తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో.. జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది

వనపర్తి, జనవరి 6 (యుదార్థవాది) వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టు సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభ గోడపత్రికలను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదని, తెలంగాణ జర్నలిస్టు ఫోరం నేతగా ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని రాష్ట్రం సిద్ధించాక తెలంగాణ జర్నలిస్టుల యూనియన్‌గా ఆవిర్భవించడం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా అకాడమీని స్థాపించి 100 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని, నవరు నిదులనే మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవడానికి కేటాయించడం జరిగిందని, జర్నలిస్టులకు ఆరోగ్య సాయం చేయడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆదివారం హైదరాబాదులో జరగనున్న యూనియన్ ద్వితీయ రాష్ట్ర మహాసభల విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఇందియన్ జర్నలిస్ట్ యూనియన్ పవన పీలసరీ సభలు విజయం కావాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల రాము రాష్ట్ర కమిటీ సభ్యులు బక్షి శ్రీధర్ రావు మోరల చంద్రశేఖర్, చంద్రమౌళి యూనియన్ నాయకులు పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగిరెడ్డి, జానీ, మద్దెల ఆనంద్, అంబటి స్వామి, చెన్నయ్య, నక్క కృష్ణ, నగేష్ యాదవ్,సి.వీరన్న, విజయ్, భాష, ఈశ్వర్, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని వంట సామాగ్రిని పరిశీలన

- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి..
- (పి.ఐ.ఎన్.బి) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్

వీర్నూర్, జనవరి 6 (యుదార్థవాది) మండలంలోని బైరాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్నివంట సామగ్రిని పి(ఐ.ఐ.ఎన్.బీ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫ్లాట్ బాస్కువాడ జిల్లాఅకవర్గ ఇంచార్జి మరియు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తరచుగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రభుత్వ సంక్షేమ హాస్టలల్లో,పాఠశాలలో జరుగుతున్న ఫూడ్ పాయిజాన్ సంఘాటనల కారణంగా పరిశీలించడం జరిగిందని అన్నారు.మరియు ఈరోజు మధ్యాహ్న భోజన ఏజెన్సీ వాళ్లతో మరియు పాఠశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ తక ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి రోజు వంట గదిని శుభ్రపరచుకోవలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం మరియు నాణ్యమైన మరగాయలతో భోజనం అందించాలని ఆయన అన్నారు. ఏ మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికి అప్పుడు నిత్యావసర సరుకులు, వంట నూనెలు, కారం, పప్పులు, గ్రుద్దు తెచించుకోవాలని ఆయన మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులకు స్థానిక ఉపాధ్యాయులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్ రెడ్డి,ఉపాధ్యాయులు రవి రాథోడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సూగూరు చెరువు సుందరీకరణ

వనపర్తి, జనవరి 6 (యుదార్థవాది) వనపర్తి పట్టణంలో పెబ్బేరు రహదారిలో దాదాపు మూడు కోట్లతో నిర్మిస్తున్న వే సైడ్ మార్కెట్ పనులు, మధ్రకుంట పనుల రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మగ్నూల్, పరతూరాములు ఆధ్వర్యంలో పెబ్బేరు మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ సంఘానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారిని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వనించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ మాదిరి వ్యవసాయ పథకాలు దేశమంతా అమలుకావాలన్న డిమాండ్ పెరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ మాదిరిగా రైతుబంధు, రైతుభీమా, ఉచిత కరెంటు, సాగునీళ్లు ఇచ్చి కొనుగోళ్లు చేపడితే దేశం ప్రపంచానికే అదర్శం అవుతుందని ఆయన అన్నారు. పంజాబ్ మినహా కేంద్రం ఎక్కడా కొనుగోళ్లు చేయడం లేదన్నారు. దేశంలో రైతులు పంటలు అమ్ముకోవడానికి అవస్థలు పడుతున్నారని, జాతీయ రైతు సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. కూలి పని లేక ఒకనాడు భాగీగా ఉన్న పరిస్థితి.. నేడు కూలీలు దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఓపిక ఉండి కష్టం చేసుకునే వారికి గ్రామాల్లో చేతినిండా పని దొరుకుతున్నదని మంత్రి తెలియజేశారు. రైతులు బాగుంటే గ్రామాలు బాగుంటాయన్నారు. అందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎసిమిదేళ్లలో ఊహించని అభివృద్ధి జరుగుతున్నారు. గ్రామాలను గుర్తించి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మంత్రి అన్నారు. ఏ గ్రామానికి ఏం పనులు కావాలో దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు. సూగూరులో సమస్యలు గుర్తించి పూర్తిచేశానని ఆయన కోరారు.గ్రామస్థులకు ఉపాధి కోసం 10 వేల మెట్రిక్ టన్నుల గోదాలు నిర్మించడం జరిగిందని మంత్రి అన్నారు. సూగూరు చెరువును సుందరంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు రాఘావకృష్ణ, కట్ట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్, జనవరి 6 (యుదార్థవాది) మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే తీగల్‌ఏన్ సీనియర్ నాయకుడు కొత్త మనోహర్ రెడ్డి శుక్రవారం కుతుబేశ్వర స్వామిని వైకుంఠ ద్వారం నుండి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి పది లక్షల డిపిని టీటీడీ సూపరింటెండెంట్ కు అందజేశారు.

సీఎం ఆర్ఎఫ్ పేదల పాలిటి వరం

బాలాపూర్, జనవరి06 (యుదార్థవాది) : ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ చెందిన పుష్ప అనారోగ్యంతో ట్రైమేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వారి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి నర్సిరెడ్డి ద్వారా మంత్రిని సంప్రదించగా వారికి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా 4ర్ వేల రూపాయలు మంజూరు చేయించి చెక్కును బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

గంగమ్మ గుడి.. పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

తిరుపతి, జనవరి 6 (యుదార్థవాది) : తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతికి అత్యంత పురాతనమైన గంగమ్మ ఆలయాన్ని అత్యంత సుందర పద్ధతిలో నిర్మించేందుకు పూనుకున్నామన్నారు. వీలైనంత త్వరలో దీన్ని పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రెస్టీ కట్ట గోపి యాదవ్,తుమా మునికృష్ణయ్య, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ఆలయనిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయలసీమ గంగస్థల ట్రెస్టీ గుండాల గోపీనాథ్ రెడ్డి అధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీకృష్ణుడు, రామయ్య, పద్మావతి దేవి, తిరుపతి గంగమ్మ తల్లి వేషధారణలో కళాకారులు భక్తులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో వన్నాల జీవరెడ్డి శేకరవరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి మేకల గంగయ్య, శోభ, సాయినవీన్, కవిత, కళ్యాణి, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

టీయుడబ్ల్యుజె సభల పోస్టర్ ఆవిష్కరణ

బోయినపల్లి, జనవరి 6 (యుదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టీయుడబ్ల్యుజె (హెచ్143) అధ్వర్యంలో, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ వేశ్యత్వంలో జరుగబోయే ద్వితీయ మహాసభల పోస్టర్(గోడ పత్రికను ఎంపీటీసీ నల్ల రాజేందర్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర మహాసభలకు మండల యూనియన్ వర్కింగ్ జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలని బోయినిపల్లి మండల జర్నలిస్ట్ నాయకులు గద్దం తిరుపతి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్, జర్నలిస్టులు గజ్జెల శ్రీనివాస్, పెంతల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

19 ద్విచక్ర వాహనాలు సీజ్



వేములవాడ, జనవరి 6 (యుదార్థవాది) : రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్,ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్ అధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో వాహనాల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ సరైన నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న వాహనాలను పట్టుకొని చాలన్ తో పాటు 19వాహనాలను సీజ్‌చేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలతో పాటు నెంబర్ ప్లేట్లను నక్రమంగా పెట్టుకోవాలని,నెంబర్ ప్లేట్లలో ఏఒక్క అక్షరం/అంకె తొలగించినా పట్టపరకారం చర్యలు తీసుకొని టీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేములవాడ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ ఇంకా కొనసాగుతుందని ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాడేరు, జనవరి 6 (యుదార్థవాది) అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం గంగవరం అంగన్వాడి కేంద్రంలో ఎంపికైన అంగన్వాడి హెల్పర్ చిన్న కుమారి కి పోస్టింగ్ ఆర్డర్ ను శుక్రవారం పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చేతుల మీదుగా అందించినట్లు ఐసిడిఎస్ పీడీ విజయలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎంపీపీ బదుగు రమేష్ ఎంపీపీ జయతి రాజులమ్మ టీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి సర్పంచి ఇంగువ త్రినాథ్ పడాల్, వైస్ ఎంపీపీలు నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ సమావేశం

పాడేరు, జనవరి 6 (యుదార్థవాది) : న్యూఢిల్లీలో టెలికాం కమ్యూనికేషన్ శాఖా రంగంలో బీఎస్ఎన్ఎల్‌లో రిజర్వేషన్ పాలసీపై శుక్రవారం జరిగిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ సమావేశంలో అరకు పార్లమెంట్ సభ్యురాలు మాధవి పాల్గొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

చీకటి జీవో పై టీడీపీ ఆందోళన

శ్రీకాకుళం, జనవరి 6 (యుదార్థవాది) : వైస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1 కి వ్యతిరేకంగా శుక్రవారం నరుబుజ్జిలి మండలంలో టీడీపీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే జీవో 1ని తీసుకొచ్చారని ఆ పార్టీ నేతలు ధ్వజమెత్తారు. విషయం గొంతు నొక్కి రాత్రికి రాత్రి జీవో తీసుకొచ్చారని ఇది రాజ్యాంగ విరుద్ధమని టిడిపి నాయకులు ఆరోపించారు.

నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీపీ

ఎచ్చెర్ల, జనవరి 6 (యుదార్థవాది) : ఎచ్చెర్ల మండలం ఫరీద్ పేట గ్రామం లో పంచాయతీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఎచ్చెర్ల మండలం పరిషత్ అధ్యక్షులు మొదలవలస చిరంజీవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో క్వాలిటీ అండ్ క్వాంటిటీ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, కాంట్రాక్టర్ సిపాన వెంకట్రావు,నత్తార్ గోపి మొదలవలస కృష్ణ, పైడి రంగనాథరు తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్థంగా డ్రైనేజ్ వ్యవస్థ పట్టించుకోని అధికారులు

పటాన్ చెరు, జనవరి 6 (యుదార్థవాది) : అధికారుల అలసత్వం, అనాలోచిత నిర్ణయాల వల్ల పట్టింపులు లేని పాలకుల వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి కాలువ నిర్వహణ అస్తవ్యస్థంగా ఉండడంతో ప్రతి రోజూ ప్రధాన రహదారికి అనుకొని ఉన్న రోడ్డుపై మురికి నీరు ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదెక్కడో మారుమూల గ్రామంలో అనుకుంటే పొరపాటే.. పటాన్ చెరు పట్టణంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు రహదారికి అనుకుని ఉన్న మురికి కాలువ నిర్వహణ సరిగా లేక రోడ్డుపై ప్రవహిస్తోంది. స్పెడ్ వేయడంతో మురికి కాలువను శుభ్రం చేసే పరిస్థితి లేకుండా ఉండడంతో దుర్గంధమైన వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని నిత్యం గొప్పలు చెప్పుకునే నేతలకు రోజూ పారుతున్న మురికి నీరు కనబడదం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు నిత్యం ఇదే రోడ్డు గుండా ప్రయాణిస్తున్న మురుగునీరు పట్టించుకునే నాథుడే కరవయ్యారని వాపోయారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు మురికి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అల్వాల్, జనవరి 6 (యుదార్థవాది) వెంకటాపురం డివిజన్ అభివృద్ధి కి పూర్తి సహకారం అందచేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ రోడ్ నెంబర్-2 లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ సహిత అనిల్ కిషోర్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మౌలిక వసతులైన అంతర్గత రోడ్లు, వాటర్, లైట్స్ తదితర సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. అదేవిధంగా కాలనీసహకార సిసి కెమెరాలకు తన వంతు సహాయం చేస్తానని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆరఎస్ కార్తీక్, ఏకె అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రావు, కాలనీ వాసులు అరుణ్, సాయికుమార్, నర్సింహ్మ, టీఆరఎస్ నాయకులు భాస్కర్, సంతోష్, లక్ష్మణ్, శివ, ప్రభాకర్, మోసిన్, ముళ్ళాల, మైసాన్, జాండర్, రాజు, జెడి నర్సింగ్, కిట్టు, సుదేష్, మల్లేష్, రామకృష్ణ, పెంటన్న, జామా, మనోజ్, లక్ష్మణ్ రావు, కృష్ణ, నవ్వు, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

చాయ్ స్టాల్లను ప్రారంభించిన నగర మేయర్

మల్కాజిగిరి, జనవరి 6 (యుదార్థవాది) : ప్రజలకు రుచికర, నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే ఫుడ్ స్టాల్స్‌కు వినియోగదారుల నుంచి మరింత ఆదరణ లభిస్తుందని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె, మౌలాలి రాధిక థియేటర్ సమీపంలోని అజుపురం (శ్రీరామ్ నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన చాయ్ మ్యాజిక్ స్టాల్ను ప్రారంభించారు. చాయ్ మ్యాజిక్ ఏర్పాటుచేసిన ఫ్రాంచైజీ అశోక్ రెడ్డి, విద్యాసాగర్‌లకు నగర మేయర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, మేయర్ ను ఘనంగా సన్మానించారు. ఈ స్టాల్స్ లో టీ, టిఫిన్, స్నాక్స్ ఫుడ్, బిర్యానీ వంటి ఆహార పదార్థాలుప్రజలకు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ఏకే ఫౌండేషన్ ఆర్థిక సాయం

రామచంద్రపురం, జనవరి 6(యుదార్థవాది): బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, రామచంద్రపురం డివిజన్ క్రీనివాస్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన అబ్దుల్ల కూతురు వివాహానికి శుక్రవారం తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు తన వంత సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.

కాటిపల్లి గంగారెడ్డి అరెస్ట్ అక్రమం కోటపాటి ఖండన

ఆర్మూర్, జనవరి 6 (యుదార్థవాది) : కాటిపల్లి గంగారెడ్డి ఏ తెప్పన్న, తొట్టికొండPACSమాజీ అధ్యక్షులను నిన్నటిరాత్రి జక్రాన్ పల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. 1964 Co-op చట్టం ప్రకారం ఏదైనా సొసైటీలో అక్రమాలు జరిగితే జిల్లా కో ఆపరేటివ్ అధికారి దర్యాప్తు చేసారాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్‌కు నివేదిక ఇవ్వాలి. అనంతరం కమిషనర్ ప్రాసిక్యుషన్‌కు అనుమతి ఇస్తే, అప్పుడు DCOపోలీసులకు ఫిర్యాదు చెయ్యాలి. పోలీసులు లేదా DCO నోటీసు ఇచ్చి ఖజానా తీసుకొని అనంతరం అరెస్టు చెయ్యాలి. కానీ ఇవేమీ పాటించకుండా జిల్లా కో-ఆపరేటివ్ అధికారి (DCO)తనకు లేని అధికారాలు ఉపయోగించి పోలీసులను తప్పుదోవ పట్టించి కాటిపల్లి గంగారెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారు. ఈరోజు జిల్లా కారాగారవాసులో దక్షిణ భారతదేశ రైతు సంఘాల అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు తాటిపల్లి గంగారెడ్డిని కలిసి పిలవాలు తెలుసుకొని పరామర్శించారు. ఆయన హయాంలో ఇచ్చిన రుణాల విషయం కానీ, కట్టిన మడిగెలు కానీ, ఏ విధమైన అక్రమాలు జరగలేదు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి చర్య తీసుకోలేదు స్థానిక రాజకీయాల కోసం తన పై అక్రమంగా కేసు పెట్టారని తెలిపారు. తనపై అక్రమంగా కేసు పెట్టిన జిల్లా DCO, మరియు ప్రస్తుత సొసైటీ చైర్మన్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. కాబట్టి కాటిపల్లి గంగారెడ్డిని వెంటనే విడుదల చేయాల్సిందిగా కోటపాటి డిమాండ్ చేశారు.

పేదల సేవలో సంతృప్తి

మల్కాజిగిరి, జనవరి 6 (యుదార్థవాది) పేదల సేవలోనే తనకు ఎంతో సంతృప్తి లభిస్తుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కు చెందిన గ్రేస్ నర్సింగ్ సొసైటీ సభ్యుల సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో 60 మంది కుటుంబాలకు బియ్యం, పప్పు, శానిటైజర్స్,టవల్స్,స్వీట్లునుకార్పొరేటర్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...గ్రేస్ నర్సింగ్ సొసైటీ సభ్యుల సేవ సంస్థ అందచేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వినయేంధర్ రెడ్డి, మునుస్వామి, లెజిస్ సొసైటీ ప్రెసిడెంట్ రమేష్, సంస్థ ప్రతినిధులు మురళ కృష్ణ రెడ్డి,సైదులు మునుస్వామి, అరుణ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

మల్యాలగిరి, జనవరి 6 (యుదార్థవాది) : జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం మౌలాలిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజే-టిజేఎఫ్), దిద్వితీయ రాష్ట్ర మహా సభలతో పాటు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయు) 103వ ప్లీనరీ గోడ పోస్టర్ను, మేడ్చల్ జిల్లా కొమ్మ అమరేందర్ మల్యాళగిరి ప్రెస్ క్లబ్, అధ్యక్షులతో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆవిష్కరించారు. ప్లీనరీ జనవరి 8 నుంచి 10 వరకు జి.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్, పటాన్ చెరువు, హైదరాబాద్‌లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించ డానికి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు అందజేస్తానని అన్నారు. కరోనాతో మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలకు జర్నలిస్ట్ యూనియన్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమరేందర్, మల్యాళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బి.జి.విల్సన్, ఎలక్ట్రానిక్ మీడియా సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు అక్కల రాజుగౌడ్, పాండుగౌడ్, టీఆరఎస్ మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ ముందు స్వామి, అమీన్ ధీన్, చారి తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఎస్ఆర్‌లో.. జాతీయ సాంకేతిక ఉత్సవాలు

బాలాపూర్, జనవరి 6 (యుదార్థవాది) నాదర్ గుల్ లోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనీతి విభాగం నిర్వహించే ఐదవ జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవాలు ఈ నెల 4,5 తేదీలలో ఏ ఏ ఎన్ వి ఐ కె -2023 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనీతి విభాగాధిపతి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాలలో వారి నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసే దిశలో వారి సాంకేతిక నైపుణ్యాలను అన్వేషించేలా చేయడంతో పాటు వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్‌వర్క అభ్యాసం, టీమ్ మేనేజ్‌మెంట్, ప్రవర్తనా పద్ధతులు మొదలైన వాటిని మెరుగుపరచడం అని తెలిపారు. అందులో భాగంగా సుమారు 20 వివిధ ఈవెంట్‌లు నిర్వహించినట్లు తెలిపారు.పేపర్ ప్రెజెంటేషన్‌లు, పోస్టర్ ప్రెజెంటేషన్‌లు, ప్రొజెక్ట్ ఎక్స్‌పో, డిజిటల్‌నిక్స్, టెక్నోగ్నాన్, టెక్-టైజర్ హంట్, టీన్‌ఓమ్ మొదలైనవి, నాన్-టెక్నికల్ ఈవెంట్‌లతో పాటు స్పేస్ షూస్ అనే ఒక నరదా ఈవెంట్ కూడా ఈవెంట్‌ల జాబితాలో చేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమాలన్నింటిలో వివిధ కళాశాలల నుండి మొత్తం 2వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరితో పాటు ఈ వీ నాగ లక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ దీప్తి కేవీ ఎల్ తనీఈ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు ఈ కార్యక్రమానికి సమన్వయం చేశారు. కార్యక్రమంలో మాతృత్వ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.పి. శ్రీనివాసరావు, సెక్రటరీ, ఎం. కృష్ణకుమార్, ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కనకదుర్గ, వైస్-ప్రిన్సిపాల్ ఎస్.జి.ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా ఇండ్ల పట్టాల పంపిణీ

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు

పటాన్ చెరు, జనవరి 6 (యుదార్థవాది) : పేదలకు ఇంటి స్థలాలను పైసా ఖర్చు లేకుండా రెగ్యులరైజేషన్ చేసి ఉచితంగా ఇంటి పట్టా సర్టిఫికేట్లను అందజేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ దేనని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని జేఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసినసమావేశంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 738 లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుమెడికి ఎంఏ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గంలోనే గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేతల అనువరులు లంచాలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్లను అందజేశారు,టీఆరఎస్ ప్రభుత్వ హయాంలో అలాంటి వాటికి చోటు లేకుండా పారదర్శకంగా పనిచేస్తూ పేదలకు ఇళ్ల పట్టా సర్టిఫికేట్లను అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోనే అధికంగా పటాన్ చెరు నియోజకవర్గంలో 13 బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ కింద పటాన్ చెరు నియోజకవర్గంలో ఇంటింటికి తాగునీటిని అందించామన్నారు. జీఓ 59 కింద నెల రోజుల్లోపు రెగ్యులేషన్ చేసి పంపిణీ చేస్తామని తెలిపారు. పేదల కోసం పనిచేస్తున్న టీఆరఎస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని కోరారు.ఎమ్మెల్యే మైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాబోతున్నానని తెలిపారు.ప్రభుత్వం ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత ముందుకుతీసుకొనివెళుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్,జిల్లాకలెక్టర్ శరత్ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు, జెడ్పిటీసిలు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, అన్ని స్థాయి ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నడిరోడ్లపై లోడింగ్-అన్ లోడింగ్

దృష్టి సారించని ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్, జనవరి 5 (యుదార్థవాది) కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అలీ కేఫ్-గోల్కొండ, శివం రోడ్డు మార్గాల్లోని వ్యాపార వాణిజ్య సంస్థలు, హోటళ్లు, వైన్ షాపుల ముందు వాహనాల అక్రమ పార్కింగ్ పెరిగిపోతున్న సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది ఏమాత్రి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రధానంగా ఈ మార్గంలోని అలీ కేఫ్, దుర్గా నగర్, గోల్కొండ, బతుకమ్మ కుంట, అజాం కాంప్లెక్స్, సిండికేట్ బ్యాంక్, శివమ్ వైన్స్ తదితర ప్రాంతాల్లోని వైన్ షాపులు, బార్లు, హోటళ్ల ముందు వాహనాలను అక్రమంగా రోడ్డపై పార్కు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలీ కేఫ్ చౌరస్తాలోని శివానంద్ హోటల్, దాని పక్కనున్న మహాలక్ష్మి వైన్స్ లకు, శివం రోడ్ లోని రెండు వైన్స్ లకు, బార్లకు వచ్చేవారు వాహనాలను రోడ్లపైనే పార్క్ చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. దీంతో ఆ మార్గాల్లో వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని వారు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అలీకేఫ్ దుర్గా నగర్, గోల్కొండ, శివం వైన్స్ లకు వచ్చే మందుబాబులు రోడ్లపైనే వాహనాలను గంటల తరబడి పార్క్ చేసి పరిసరాల్లో వెళ్లి మద్యం తాగుతున్నారని వారు తెలిపారు. అలాగే శివమ్ రోడ్ లోని ఫుట్ పాత్ లను ఆక్రమించుకొని కొంతమంది టిఫిన్ సెంటర్లు, మధ్యాహ్న భోజన హోటల్లను నడుపుతుండడంతో ఆయా ఆర్తాల్లో రాకపోకలు సాధించడానికి వాహనదారులు, పాదచారులు నానా అవస్థలు పడుతున్నారని స్థానికులు తెలిపారు. అదేవిధంగా రోడ్ డైవర్షన్ తో రద్దీగా మారిన అలీ కేఫ్ - గోల్కొండ మార్గంలో నది రోడ్డపై భారీ లారీలను నిలిపి లోడింగ్ అన్ లోడింగ్ చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ఈ మార్గంలో అక్రమ పార్కింగ్, లోడింగ్ అన్ లోడింగ్ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న ట్రాఫిక్ అధికారులు పట్టించుకోవడంలేదని వారు అంటున్నారు. ఈ మార్గంలో ట్రాఫిక్ క్రేన్ వాహనంపై ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న, అక్రమ పార్కింగ్‌ను, లారీల లోడింగ్ అన్ లోడింగ్‌ను దృష్టి సారించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కేటీఆర్ బహిరంగ సభకు భారీగా కార్యకర్తలు నాయకులు

పాలకీడు, జనవరి 06 (యదార్థవాది) మంత్రి కేటీఆర్ హాజరుకుగుర్ పర్యటన సందర్భంగా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామం నుండి కార్యకర్తలు నాయకులు భారీగా తరలి వెళ్ళారు. శంకుస్థాపనలకు వస్తున్న మంత్రి కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలికారు. బహిరంగ సభను విజయవంతం చేయడానికి బైక్ లతో ర్యాలీగా ఆటోలతో తరలి వెళ్లారు. ముఖ్యంగా మున్సిం మైనారిటీ కార్యకర్తల కమిటీ సభ్యులు కూడా వీరి వెంట కలిసి వెళ్లారు గ్రామ సర్పంచ్ కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన వారిలో సదర్ సాఫ్ షేక్ వీర్ సైదులు షేక్ నజీరు దైద సైదులు, రాజేష్, కిరణ్, మమత, నాగేంద్ర సైదయ్య, శేఖర్, సుధాకర్, సతీష్, తదితరులు ఉన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

పాలకీడు, జనవరి 06 (యదార్థవాది) : సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన షేక్ జాంగీర్ ఖాన్ వృత్తి రీత్యా సూర్యాపేటలో నివాసం ఉంటున్నాడు వారి చిన్న కూతురు అరీషా పుట్టిన రోజు సందర్భంగా స్థానిక సూర్యాపేట లో కొత్తఫ్లాండ్ దగ్గర ఖమ్మం ఎక్స్ రోడ్ బొమ్మ దగ్గర ఫ్లట్ పాత్ మీద చలికి వణుకుతూ "నిద్రిస్తున్న వారికి తనవంతు సహాయంగా దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం జహంగీర్ ఖాన్ మాట్లాడుతూ మంచితో నిండిన చలిలో పేదలకు దుప్పటి కంటే విలువైనది ఏదీ లేదని, పేదలకు సేవ చేయడం కంటే పెద్ద దానం ఏది లేదన్నారు. తీపమైన చలి గాలిని ఎదుర్కొంటున్న నిరుపేదలకు చెర్చని దుప్పట్లు పంపిణీ చేయడం నాకుఎంతో సంతృప్తిని ఇచ్చిందని చెప్పారు.ఈ కార్యక్రమం లో షేక్ లతీఫ్,షేక్ ముఫీ, కొండా ప్రసాద్, రోటు ,విజయ్, నవీన్ కలీం లు పాల్గొన్నారు. వారికి షేక్ జహంగీర్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

డివిజికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ

నారాయణపేట, జనవరి 6 (యదార్థవాది) జోగులాంబ జోన్ నూతన డిజి ఎల్ ఎస్ చౌహాన్ ఐపిఎస్ శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నారాయణ పేట జిల్లా ఎస్పీ.ఎన్.వెంకటేశ్వర్లు నూతన డి.ఐ.జినీతన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

యుటిఎఫ్ గోకవరం మండల శాఖ నూతన కౌన్సిల్ ఎన్నిక

గోకవరం, జనవరి 6 (యదార్థవాది) యుటిఎఫ్ గోకవరం మండల శాఖ నూతన ఎన్నిక శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి వలీఫ్ ఎన్నికల అధికారి జిల్లా ఆడిటర్ ఎం క్రిపాల్ అభ్యర్థుల సమక్షంలో గోకవరం ఎంఆర్సి భవనంలో జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా కే నాగభూషణం, అధ్యక్షులుగా ఎస్ అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఏఎస్ విజయ్‌లక్ష్మి నరస, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస్, కోశాధికారిగా పి వి ఎస్ ఆర్ త్రిమూర్తులు కార్యదర్శులుగా టీవీఎస్‌ఎస్ దుర్గాప్రసాద్, వి.సూర్యప్రకాష్, ఎమ్మెస్ నులోచన బి.అప్పారావు, డి.సత్యనారాయణకే పాపని డి.ప్రసాద్ ఎస్ విశ్వనాథం కె.అర్జునుడు బి.మహేశ్వరరావు ఆడిటర్లు ఎం.రత్నం,లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వరుసగాఆరవ సారి ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ఎస్ అనిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాఖపట్నం, జనవరి 6 (యదార్థవాది) : జీవీఎంసీ 22వ వార్డు పీతలవాని పాలెం శివాజీపాలెంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమంతో పాటు సీజనల్ వ్యాధులపై అవగాహన నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ పీతలమూర్తి యాదవ్ పీతల వానిపాలెం శివాజీ పాలెంలో ఇంటింటికి వెళ్లి జ్వరాలపై అవగాహన కల్పించారు. వార్డులో డెంగ్యూ కేసులు నమోదు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. వార్డులో అపరిశుభ్రంగా ఉండకూడదని పారిశుధ్యం మెరుగుపరచాలని శానిటేషన్ సిబ్బందికారులను ఆదేశించారు. అలాగే డ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాల్లో నీరు ఉండకూడదని, నీరు నిల్వల వల్ల దోమల వ్యాప్తి వెంది జ్వరాల బారిన పడకూడని పెంచరించారు.ఈకార్యక్రమంలోమీనాకుమారి,రమణమ్మ ఆర్. రమాంపి,ఎం.నాగమణి ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక

తొర్రూర్, జనవరి 06 (యదార్థవాది) తొర్రూర్ మండలంలోని మాటేడు గ్రామంలో నిర్మిస్తున్న 50 రెండు పడకల గదుల ఇళ్ల సముదాయ నిర్మాణ పనులను శుక్రవారం కలెక్టర్ శశాంక పరిశీలించారు. 25 ఇండ్ల చొప్పున మొదటి దశలో నిర్మాణం కాగా 25 ఇండ్ల వివిధ దశల్లో పూర్తయినట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ఇండ్లను వేగవంతం చేయాలని, ఇండ్ల నిర్మాణ పనులు పూర్తయిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న డూప్లెక్స్ రెండు పడకల గదుల నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. 192 డబల్ బెడ్ రూమ్ నిర్మాణాల్లో 96 పూర్తి దశలో రంగులు వేయడం జరిగిందని, 96 వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని మిగిలిన 88 గదులకు బెంచర్ పనులు ప్రారంభమయ్యాయని,64 స్లాబ్ పడ్డాయని,40 గోడల నిర్మాణం జరిగిందని,24 ప్రారంభ దశల్లో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలపగా, 280 రెండు పడక గదుల ఇళ్ళను ఒకేసారి లబ్ధిదారులకు అందించే విధంగా తగు చొరవ చూపాలని, జాప్యం చేయకూడదని తెలిపారు. 192 ఇళ్లకు పూర్తిస్థాయిలో మనుకులు కల్పించి తనెల చివరిలో లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు కాంట్రాక్టర్ చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎస్ బి ఎం కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రోడ్డు డ్రింకింగ్ వాటర్ సైడ్ డ్రైనేజీలు నకల నరుపాయాలతో నిర్మాణం చేర్పించేందుకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ విద్యారంగాన్ని కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఎర్పాటు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశ బోయిన కోటిలింగం,, మండల ప్రధాన కార్యదర్శి మినోద్, రాష్ట్ర బాద్యులు చాగర్లమూడి శ్రీధర్, ప్రభుదాస్, క్రిష్టారెడ్డి, బాలాజీ, ఆంగోతు రమేష్, జిల్లా బాద్యులు నవీన్, భాస్కర్, అరుణాబాయి, కమల, మండల బాద్యులు సంజీవరావు, సారంగం, శేషవేణిక, క్రీనివాస్ ప్రాథమిక సభ్యులు సునిల్, రమేష్, సుధాకర్, విశ్వనాథం, పాఠశాలోన్, రాజేశ్వర్, ఉషా, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కాపునాడు నూతన మండల కమిటీ ఎంపిక

కోరుకొండ, జనవరి 6 (యదార్థవాది) : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ సీతానగరం మండలానికి కావునాడు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు పురం శెట్టి మంగారావు శుక్రవారం నూతన కమిటీ కావునాడు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాపు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి నూతన ఉత్తేజం తీసుకువస్తామని తూర్పుగోదావరి జిల్లా నుంచి కాపు ఉద్యమానికి పరికొత్త రూపు తీసుకువస్తామని అన్నారు. జిల్లాలో పునర్విభజన చేసి నూతన కమిటీలను వేస్తున్నామన్నారు. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లా, రాజమగరం నియోజవర్గం సీతానగరం మండలం, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నూతన కమిటీలు చేయడం జరుగుతుందన్నారు. సీతానగరం మండలం అధ్యక్షుడు సత్యం రామకృష్ణ, కన్వీనర్ నల్ల నాగేశ్వరరావు, అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన అచ్చిరెడ్డి సురేష్ బాబు, ఇతర జిల్లాల కాపు నాయకులు, గౌరవ అధ్యక్షుడు భవనము నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కాకిరేటి దుర్గారావు, కాకినాడ జిల్లా అధ్యక్షులు జోగిరాజు, జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ కోనసీమ జిల్లా అచ్చిరెడ్డి వెంకటస్వామి, ఆర్కే నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ధాన్యం లారీలతో హైవే దిగ్బంధం

కాకినాడ, జనవరి 6 (యదార్థవాది) కాకినాడ జిల్లా జగ్గంపేట జేఏఆర్ సెంటర్లో బదరోబాలు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం లోడుతో లారీలు ఆగిపోయాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. విషయం తెలిసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోళ్ళల నెపూనా రైతులతో కలిసి హైవే దిగ్బంధం చేశారు. సంఘటనా స్థలానికి జగ్గంపేట ఎస్సై రమణారావు చేరుకుని జోళ్ళల నెపూనా తో చర్చలు జరిపారు. డి ఎం తోను ఎమ్మార్వో తోను మాట్లాడించారు. వారు లక్ష్మీనారాయణ రైస్ మిల్ కు లారీలను పంపించాలని అక్కడ ధాన్యాన్ని దింపిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడ ఆందోళన విరమించి లారీలను రైస్ మిల్‌కు పంపించారు. ఈ సందర్భంగా జోళ్ళల నెపూనా మాట్లాడుతూ తరోజుకి ఐదు రోజుల నుంచి రైతుల దగ్గర ధాన్యాన్ని లోడ్ చేయించుకుని వే బ్రిడ్జి దగ్గర కాటా వేయించుకుని అప్లై చేసుకోవడం లేదనే నెపంతో ఐదు రోజుల నుండి లారీలను పక్కన పెట్టించారని అన్నారు. ఇక్కడ రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి సేవాలే హైవే దిగ్బంధించామని, 50 లారీలు హైవే పక్కన ఉండి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఐదు రోజుల నుండి లారీలకు కిరాయిలు డ్రైవర్లకు భోజనాలు రైతులు ఎక్కువ నుండి తెప్పిరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు హైవే దిగ్బంధం చేస్తేనే పట్టించుకుంటారని ఆయన అన్నారు. రేపు సాయంత్రం లోగా లారీల్లో ఉన్న ధాన్యాన్ని దింపించాలని ఒక్క బస్తా ధాన్యం మిగిలిన దాన్ని పట్టుకెళ్ళి కలెక్టర్ ఆఫీస్ వద్ద తగలబెట్టేస్తామన్నారు. రైతు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకుంటూ 21 రోజులకు దబ్బులు ఇస్తామని చెప్పుకుంటున్నారన్నారు. ఇప్పటినుండి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేసి దిబ్బడుకు తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళి భద్రం జేనుమణి బాబు అడబాల వెంకటేశ్వరరావు, చేములకొండ జోగారావు, కురుమళ్ళ నాగేశ్వరరావు, సాంబతుల చంద్రశేఖర్ కొత్తకొండ బాబు, బోదిరెడ్డ బుజ్జారావు, పీల మహేష్ తిరుమల రాజా మురళి రాజా, దాసర్ సీతారామయ్య నే దూరి గణేష్, వైలోగంటి వంకటేశ్వర్లు బాబు, బొడ్డేటి సుమన్ ప లివెల ఏసు రాజు, దేగల పట్టిబాబు కోదూరి రమేష్, కొవ్వు తాతారావు కొత్త నాగ పండు, తుమ్మల కిషోర్ వెలికాని హరి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ బీజేపీ ఇంచార్జిగా ఎంపీపీ ఏనుగు

ఫుట్సేనర్, జనవరి 6 (యదార్థవాది) : హుజూరాబాద్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జిగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఫుట్సేనర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి నూతనంగా నియమితులయ్యారు.జిల్లాఅధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆదేశానుసారం శనివారం జరగబోయే బూత్ కమిటీ సమ్మేళన కార్యక్రమం కోసం హుజూరాబాద్ లోని గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 119 బూత్ కమిటీల సమ్మేళనం జరుగుతున్నాయని ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.కెసికర్ గడీల పాలన అంతమొందేలా,అబద్ధపు మాటలతోతెలంగాణ ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎరబెల్లి సంపత్ రావు,మాడ గౌతంరెడ్డి అసెంబ్లీ కన్వీనర్,వార్డు మెంబర్ బేల్ సురేష్,గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టంకశాలను సన్మానించిన కార్పొరేటర్

చిలుకానగర్, జనవరి 6 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు టంకశాల అశోక్ శుక్రవారం చిలుకా నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తకే, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ బన్నాలను కలిశారు.రాఘవేంద్ర నగర్ కాలనీ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, కాలనీలోని పలు సమస్యలు కార్పొరేటర్ గీత దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా టంకశాల అశోక్ మాట్లాడుతూ కార్పొరేటర్ బన్నాల గీత ప్రతి రోజు ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు, చిల్లాగనర్ డివిజన్‌లో మూడు కొట్లతో నూతన వైకుంఠ ధామం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. మానన సంకల్పాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ బన్నాల గీత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు టంకశాల అశోక్‌నిశాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉడుమ, వీరేందర్, సోమేష్, రవి కృష్ణ,ధరణ్, రవీందర్, బాచుపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 9న మంత్రి హరీష్ రావు రాక

తూప్రాన్, జనవరి 6 (యదార్థవాది): తూప్రాన్ మున్సిపల్ లోని పలు అభివృద్ధి పనులను పరిశీలించే నిమిత్తం ఆర్థిక, ఆరోగ్య మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు ఈ నెల 9న తూప్రాన్ మున్సిపల్ లో పర్యటించనున్న సందర్భంగా శుక్రవారం మున్సిపల్ చైర్పర్సన్ కౌడలి గౌడ్ ప్రత్యేక అధికారి ముత్తు రెడ్డితో కలసి పలు కాలనీలను కలియ తిరుగుతూ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి చూపించారు. ఈ కార్యక్రమంలో ఆర్వీనో. శ్యామ్ ప్రకాష్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్,దుర్గారెడ్డి,పల్లెర్ల రవీందర్, మామిడి వెంకటేష్,నాయకులు సత్యలింగం,ం.ఈ.సాయిరాము రెడ్డి, నాయకులు రవ్వానిసాబ్,సత్తార్ బాయ్,నాదీమ్,నర్సింలు,నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

సీతా నగరంలో పెన్షన్ లు పంపిణీ

కాకినాడ, జనవరి 6 (యదార్థవాది) : జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా మంజూరైన పెన్షన్ లను పైపెపి నాయకులు కరుటూరి వీర్రాజు చేతుల మీదుగా నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా కరుటూరి వీర్రాజు మాట్లాడుతూ ప్రతి నెలా ఒటలో తేదీన సూర్యోదయానికి ముందే వారి ఇంటికే వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేసి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.నవరత్నాల హామీలు భాగంగా పెంచిన వైఎస్సార్ పెన్షన్‌కానుక 2,750రిపించన్ సొమ్ములను అందించిన ముఖ్యమంత్రికి ప్రజలతరపున ధన్యవాదములు తెలియజే శారు.ఈ కార్యక్రమంలోఎల్లిపూరి సూర్యనంద్రం, కరుటూరి రామకృష్ణ, గద్దె వీరబాబు,సింగంపెద్దఅబ్బు,అత్తకూలిపీమశంకరం, నవిపాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పలు అంశాలపై గ్రామ సభలో తీర్మానం

మనోహరాబాద్, జనవరి 6 (యదార్థవాది) మండలంలోని వెంకటాపూర్ అగ్రహారంలో శుక్రవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జడ్పీ చైర్పర్సన్ నిధులనుండిబడు బక్కల రూపాయలతో గ్రామంలో అండర్ డ్రైనేజ్ నిర్మాణాల పనులు చేపట్టారు. ఈ పనిని త్వరలో పూర్తి చేస్తామని పేర్కొంటూ వివిధ అంశాలపై గ్రామ సర్పంచ్ నీరుగంటి రేఖుక అంజనేయులు తెలిపారు.గత 20 సంవత్సరాల నుండి కొలిక్కిరానిగిల్ల సమస్యను జడ్పీ చైర్పర్సన్ తీర్చినరని ముఖ్యంగా మూడు రోజులనుండి మిషన్‌భగీరథ సిళ్లనిరాగా రాకపోవడంతో ట్యాంకర్ద ద్వారా నీటినిసరఫరా చేయడంపలెగిరినిరని తెలిపారు. భారత హోర కార్యక్రమంలో మొక్కలు నాటిన ప్రతి కుటుంబీకులు కూలి డబ్బులు అందక ఇబ్బందులుపడుతొంటున్నారని దీనిపైప్రత్యేక దృష్టిని సారించి త్వరగా వచ్చే విధంగాచర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ అంజనేయులు,సెక్రటరీ సునంద,దీటీసీవోస్ అధ్యక్షులు నీలగిరి గౌడ్,పాలకవర్గం సభ్యులు శ్రీశైలం,ఆశోక్, రాధిక, మల్లేష్ లక్ష్మి స్వప్న, సుశీల, కో ఆప్షన్ సభ్యులు కుమార్, శ్రీశైలం, యాదమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

దోర్నకల్, జనవరి 6 (యదార్థవాది) దోర్నకల్ మండల శాఖ ఆధ్వర్యంలో పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, ఎంపీపీలో అవర్ సీను వెంకటరత్నం, ఎంఈఓ పుల్ సీన్, మండల పిఆర్టియు అధ్యక్షుడు వెంపటి సీతారాములు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వీరన్న మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల కోసమే కాకుండా బడి కోసం పిఆర్టియు పనిచేయడం అభినందనీయమన్నారు.ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఉన్నతమైనదన్నారు.రాష్ట్రంలో అపిఆర్ సంఘం పిఆర్టియు మాత్రమేనన్నారు.పిఆర్టియు మండలాధ్యక్షుడు వెంపటి సీతారాములు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రమోషన్లు, బదిలీలు జరపాలని కోరారు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ ఉపాధ్యాయుల సమస్యల కోసం కృషి చేస్తున్న సంఘం పిఆర్టియు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహాబూబాబాద్ లో పురుడు పోసుకున్న పిఆర్టియు ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద సంఘంగా ఏర్పడిందని అన్నారు, ఎంఈఓవో అవర్ల మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలలో

హబ్సిగూడను క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దుదాం

కార్పొరేటర్ కక్కిరేడి చేతన

హబ్సిగూడ, జనవరి 6 (యదార్థవాది) : హబ్సిగూడ డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుతూ అత్యుత్తమ క్లీన్ అండ్ గ్రీన్ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని డివిజన్ కార్పొరేటర్ కక్కిరేడి చేతన హరీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డివిజన్ జె ఎన్ ఎన్ కాలనీలో జ్ఞాన భారతి స్కూల్ విద్యార్థులతో కలిసి జీహెచ్ఎంసి అవగాహన కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేడి చేతన హరీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేయరాదని స్వచ్ ఆటో లో మాత్రమే చెత్త వెయ్యాలని అన్నారు. పాఠశాల నుంచి దేహాలయంతో సమానంగా చూడాలని, పాఠశాల ప్రాంతంలో చెత్త వేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్ట్రీట్ నెంబర్ 8, జె ఎన్ ఎన్ కాలనీ, రవీందర్ నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో చెత్త ఎవరైనా వేస్తే జీహెచ్ఎంసి అధికారులకు తెలియజేస్తే వారికి 1000 రూపాయల ఫైన్ వేయించడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ మన ముందే డివిజన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా అత్యుత్తమంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతి స్కూల్ కరస్పాండెంట్ రంజన్, పాఠశాల ఉపాధ్యాయులు, జిహెచ్ఎంసి సానిటేషన్ డివిజన్ ఇంచార్జ్ సుదర్శన్, జవాన్ సర్పంచ్ రావు, మారయ్య, ఎస్ ఎఫ్ ఏ సెక్రటరీ, రాంకీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హబ్సిగూడ డివిజన్ ఆఫీసర్, ప్రతాప్ రెడ్డి, దిలీప్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బాలకృష్ణ, రవీందర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రవీణ్, రంగ రవి కాలనీ వాసులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.